Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 170
పేజీలు - 8 వెల- రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 13, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కాంగ్రెస్ చెప్పిన విషయాలు అవాస్తవాలు



3లో..

### తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

# హుక్కా కేంద్రాలను నిషేధిస్తూ చట్టం

- పొగాకు ఉత్పత్తుల ప్రచారం పైనా రాష్ట్రం నిషేధం
- ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ


హైదరాబాద్,ఫిబ్రవరి12 : తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేధించే సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం. ఒక సిగరెట్‌తో పోల్చితే, ఒక హుక్కా సెషన్‌లో దాదాపు 125 రెట్లు పొగ, 25 రెట్లు తారు , 2.5 రెట్లు నికోటిన్, 10 రెట్లు కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత దానికి బానిసలవుతారు. ఈ పోకడ ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్ హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా బ్యాన్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. హుక్కా నిషేధం బిల్లుపై సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు క్లోజ్ అవ్వనున్నాయి. హుక్కా నిషేధం వెంటనే అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఉత్పత్తులను కూడా అమ్మటం, కొనటం నేరంగా పరిగణించబడుతుంది. నాలుగోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక కీలక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది.తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేధించే సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి



మిగతా 3లో..

## తెలంగాణ ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖల్లో

# భారీగా బదిలీలు




హైదరాబాద్,ఫిబ్రవరి12 : తెలంగాణలో ఎన్నికల బదిలీలు కొనసాగుతున్నాయి. ఆబ్కారీశాఖలో 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు ఉప కమిషనర్లు, 9 మంది సహాయ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆబ్కారీశాఖనూ బదిలీల జాబితాలో చేర్చారు. దీంతో గడిచిన నాలుగేళ్ల కాలంలో మూడేళ్లుగా ఒకే రెవెన్యూ జిల్లాలో పనిచేస్తున్న వారికి ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా స్థానచలనం కల్పించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖలో 105 మంది జడ్పీ సీఈవోలు, డిప్యూటీ సీఈవోలు, డీపీవోలు, డీఆర్డీవోలు బదిలీ అయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో 395 మంది ఎంపీడీవోలు, 132 మంది తహసీల్దార్లు, 33 మంది నాయబ్ తహసీల్దార్లు బదిలీ అయిన సంగతి తెలిసిందే.

## బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు



2లో..

- వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరు
- బిజెపి కార్యదర్శి బండి సంజయ్ వెల్లడి

## రైతు సంఘాల ఛలో ఢిల్లీ



- అష్టదిగ్బంధనం చేసిన ప్రభుత్వం

2లో..

## కేసీఆర్ ముక్కు నేలకు రాయాలి

- ఏ మొఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నారు
- హరీష్ రావుపై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



2లో..



## నేడు అధికార కాంగ్రెస్ నేతల

# కాళేశ్వరం సందర్శన



- కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు..?
- దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉంది
- హరీశ్‌రావు సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు
- అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టం
- ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు
- అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టింది
- ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..?
- అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా..?
- అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- ఏపీకి కృష్ణాజలాలను ధారపోసింది కేసీఆరే
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్
- కేఆర్ఎంబీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

3లో..

## "హరీశ్, కడియంలా మేము జీహుజూర్ బ్యాచ్ కాదు

- మేం పదవుల కోసం పాకులాడే వాళ్లం కాదు
- హరీశ్‌ను మా పార్టీలోకి రమ్మంటున్నాం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి12 : 'మాజీ మంత్రి హరీశ్‌రావు.. రైట్ పర్సన్ ఇన్ రాంగ్ పార్టీ' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా ఆయన మాట్లాడారు. భారాసలో ఉన్నా హరీశ్‌కు ప్రయోజనం లేదని.. కాంగ్రెస్‌లోకి వస్తే తీసుకుంటామని చెప్పారు. ఇందుకు 25 మంది భారాస ఎమ్మెల్యేలతో పార్టీలోకి రావాలని షరతు పెట్టారు. అప్పుడు ఆయనకు దేవాదాయశాఖ ఇస్తామన్నారు. భారాస

## ఒకే గొడుగు కిందికి క్లైమెట్, విద్యా రంగాలు

- దుబాయ్ కేర్స్ సంస్థతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ
- విద్యా రంగంలో మార్పులకోసం కసరత్తు



తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును

మిగతా 2లో..

## కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?

- అసెంబ్లీకి రాని కేసీఆర్ నల్గొండకు ఎలా వెళ్తారు..?
- అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ : భట్టి



హైదరాబాద్,ఫిబ్రవరి12 : అసెంబ్లీకి రాని వ్యక్తి.. మంగళవారం నల్గొండలో అసెంబ్లీకి వెళ్తావా అంటూ

మిగతా 2లో..

## ప్రజానాడి




## మనీష్ సిసోడియాకు 3 రోజుల పాటు

# మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట లభించింది. తన మేనకోడలు వివాహానికి హాజరయ్యేందుకు ఢిల్లీ కోర్టు సోమవారం మనీష్ సిసోడియాకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. లక్నోలో జరిగే తన మేనకోడలి వివాహానికి హాజరయ్యేందుకు సిసోడియా ఫిబ్రవరి 12-16 మధ్య మధ్యంతర బెయిల్‌ను కోరారు. సీబీఐ, ఈడీ విచారిస్తున్న అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు సిసోడియాకు ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు.ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి బెయిల్‌ను సీబీఐ తరపు న్యాయవాది



మిగతా 3లో..

# దేశానికి సేవచేయడమే ముఖ్యం

- మా ప్రభుత్వంలో పారదర్శకంగా నియామకాల ప్రక్రియ
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : నియామకాల ప్రక్రియను తమ ప్రభుత్వం పార దర్శకంగా మార్చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సోమ వారం ఆయన 'రోజ్‌గార్ మేళా' కింద ఉద్యోగాలు పొందిన లక్షమం దికిపైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందించి మాట్లాడారు. తమ ప్రభుత్వం నియామక ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తోందని పీఎం మోదీ అన్నారు. ప్రతి ఒక్క అభ్యర్థి తన సామర్థ్యం ప్రదర్శించేలా సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగానికి అభ్యర్థి దరఖాస్తు చేసుకొన్నప్పటి నుంచి అపాయింట్‌మెంట్ లేఖను అందుకొనే వరకూ ఉన్న సమయాన్నిపూర్తిగా కుదించామన్నారు. గత ప్రభుత్వాలు నియామక ప్రక్రియల్లో జాప్యం చేసేవారన్నారు. దీంతో అవి సుదీర్ఘంగా సాగేవికావ న్నారు.ఉద్యోగాల నియామకం సమయం సుదీర్ఘంగా ఉండడం వల్ల లంచాల వసూళ్లు వంటివి జోరుగా చోటు చేసుకొనేవని పీఎం మోదీ అ న్నారు. తమ ప్రభుత్వం నియామకాలను పారదర్శకంగా చేపడుతోందన్నా రు. దేశానికి యువత సేవ చేసేలా 2014 నుంచి వారికి సహకరించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోంద న్నాని మోదీ పేర్కొన్నారు.తమ ప్రభుత్వం 'వికసిత్ భారత్' ప్రయాణంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలక పాత్రే నని మోదీ అన్నారు. నేడు కొత్తగా చేరుతున్న లక్షమంది ఉద్యోగులు మాకు నూతన శక్తిని అందిస్తారన్నారు.

# కృష్ణాపై విజయం సాధించాం

● **కెటిఆర్ ట్విట్టర్ ఆనందం**



హైదరాబాద్,ఫిబ్రవరి12 : కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న వేళ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన 'ఛలో నల్గొండ ఎఫెక్ట్!' కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా రేపు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తీర్మానాన్ని ప్రవేశపెట్టనుందని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ ట్వీట్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫొటోని కేటీఆర్ జోడించారు.

# కెఆర్ఎంబిపై అసెంబ్లీలో తీర్మానం

● **మేం మద్దతు ఇస్తామన్న కవిత**



హైదరాబాద్,ఫిబ్రవరి12 : కృష్ణా నది పై ఉన్న ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించ బోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ నీటి హక్కులను వదులుకునే మనిషి కాదన్న సంగతి ప్రజలందరికీ తెలున్నారు. జలాల సాధన కోసమే తెలంగాణ ఉద్యమం చేశామని, కాబట్టి నీటి హక్కుల విషయంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీ పడబోదని తేల్చి చెప్పారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాజెక్టులను ధారాదత్తం చేసి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై లేనిపోని ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పచెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ శాసన సభ, మండలిలో తీర్మానం తీసుకరావాలని, తమ పాపాలను ప్రక్షాళన చేసుకోవాలని చెప్పారు. తెలంగాణ హక్కుల విషయంలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దత్తు ఉంటుందని స్పష్టం చేశారు.

# రాజస్థాన్‌లో ఘోర ఘటన

● **ఉద్యోగాల ఆశచూపి అంగన్‌వాడీలపై సామూహిక అత్యచారాం**

● **మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్లపై కేసులు**



జయపుర,ఫిబ్రవరి12 : ఉద్యోగం ఆశ చూపించి 20మంది మహిళలపై ఇద్దరు అధికారులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈఘోర ఘటన రాజస్థాన్ లోని పాలి జిల్లా సిరోహిలో కేసు నమోదైంది. సిరోహి మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్ మహేంద్ర మేవాడా, మాజీ కమిషనర్ మహేంద్ర చౌదరిపై గ్యాంగ్ రేప్ కేసు ఫిర్యాదు వచ్చింది. రెండు నెలల క్రితం అంగన్ వాడీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ పాలి జిల్లాకు చెందిన మహిళపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు డీవైఎస్పీ పరాస్ చౌదరికి ఫిర్యాదు చేసింది. తనతో పాటు మరో పది 15 మందికి ఓ చోట వసతి ఏర్పాటు చేసి, తినే ఆహారంలో మత్తు పదార్థాలు కలిపి ఇచ్చారని, తర్వాత ఛైర్మన్, కమిషనర్ వారిపై సామూహిక అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. వీడియోలు తీసి ఒక్కొక్కరూ రూ.5లక్షలు ఇవ్వాలని లేదంటే వీడియోలను వైరల్ చేస్తామంటూ ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని బాధితురాలు చెప్పింది. వారితో అక్రమ సంబంధం పెట్టుకో వాలని బెదిరించారని, ఉద్యోగాల సాకుతో ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు తీసుకున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. సిరోహి మహిళా పోలీస్ స్టేషన్ కు గతంలో కూడా ఇలాంటి కేసు వచ్చింది. కానీ, అది తప్పు అని తేలింది. దీంతోదానిపైకూడా ఇప్పుడు కేసుల్ చేయాలని రాజస్థాన్ హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

# రైతుసంఘాల ఛలో ఢిల్లీ

● **అష్టదిగ్బంధనం చేసిన ప్రభుత్వం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : రైతు సంఘాలు మరోసారి కదం తొక్కాయి. తమ డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. మంగళ వారం దేశ రాజధానిలో భారీ నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశాయి. దీంతో అప్రమత్తం అయిన ప్రభుత్వం ఢిల్లీని దిగ్బంధనం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ కూడా డైవర్ట్ చేశారు. రైతు సంఘాల నిరసన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రైతు సంఘాల నేతలు, రైతులు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు సింఘు, ఘజీపూర్, తిక్రి సరిహద్దుల వద్ద బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. సరిహద్దులో గల రహదారిపై మేకులను అమర్చామని పోలీసులు తెలిపారు. బారికేడ్లు దాటి రావాలని చూసే వారి వాహనాల టైర్లు పంక్చర్ అవుతాయని స్పష్టం చేశారు. ఢిల్లీలోకి ప్రవేశించే సరిహద్దుల గుండా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 1000 నుంచి 1500 మంది పోలీసులు విధులు నిర్వహిస్తారు. బస్టాండ్, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, రహదారుల గుండా పోలీసులు విధుల్లో ఉంటారు. పంజాబ్ హర్యానా సరిహద్దులను ఇప్పటికే మూసివేశారు. ముందు జాగ్రత్త చర్యగా అంబాలా, కురుక్షేత్ర, కైతాల్, జింద్, హిసార్ జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బల్క్ మెసెజ్ సర్వీసులను నిలిపివేశారు. పంటకు కనీస మద్దతు ధర, గతంలో నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 8వ తేదీన కేంద్ర మంత్రుల బృందం తొలి విడత జరిపిన చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు.

# తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

హైదరాబాద్,ఫిబ్రవరి12 : తెలంగాణ రాష్ట్రంలో ఓమోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం పడిందని చెప్పారు.అదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో వర్షం పడిందని తెలిపారు. అందుకే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. ఫిబ్రవరి 16 నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతాయని అంచనా వేశారు.మరోవైపురాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ కంటేతక్కువగా ఉన్నాయి.తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎలానింగ్ సొసైటీ డేటా ప్రకారం చాలా ప్రాంతాలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నాయి. అయితే, కొన్నిప్రాంతాల్లో 34డిగ్రీలసెల్సియస్‌ను అధిగమించిన ఎండ ప్రభావితం చూపలేక పోయింది.

# రాజయ్య రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకం

● **కాంగ్రెస్‌లో చేరాలన్న ఆకాంక్షపై ప్రతికూలత**



జనగామ,ఫిబ్రవరి12 : తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటకొండ రాజయ్య రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఆయనను గత పాపాలు వెన్నాడుతున్నాయి. కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా లబ్ధిపొందాలనుకున్న ఆయనకు సొంత నియోజకవర్గంలో గతంలో మహిళలను వేధించిన వ్యవహారం వెన్నాడుతోంది. ఆయనను కాంగ్రెస్‌లోకి రానీయవద్దని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో రాజకీయంగా ఇక ఆయన చాప్టర్ క్లోజ్ అయినట్లేనని అంటున్నారు. దీంతో రాజయ్య పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. అటు కాంగ్రెస్‌లోకి వెళ్లలేక, బిఆర్ఎస్‌లో కొనసాగలేక ఇక నామమాత్రంగా ఉండే పరిస్థితులు దాపురించాయి. ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన రాజయ్య.. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్‌లో రాజయ్య చేరికకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. గత ఏడాది డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజయ్యకు గులాబీ పార్టీ టికెట్ ఇవ్వకుండా కేటాయించారు. టికెట్‌కు బదులు రాష్ట్ర రైతుబంధు ఛైర్మన్ పదవి ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి కావడంతో రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారం కోల్పోవాల్సి వచ్చింది. టికెట్ రాకపోవడంతో తాటికొండ రాజయ్య వరంగల్ ఎంపీ కోసం ప్రయత్నాలు చేశారు. ఎంపీ టిక్కెట్ రాదని తెలుసుకున్న రాజయ్య బీఆర్ఎస్ పార్టీ, పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ లపై ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా రోజు ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని చెబుతానని రాజయ్య మీడియాతో చెప్పారు. ఇంతలో సీన్ రివర్స్ అయ్యింది. -రాజయ్యను కాంగ్రెస్ పార్టీలో తీసుకోవద్దని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని ఆయా మండల పార్టీ అధ్యక్షులు అధిష్టానానికి విన్నవించుకున్నారు. అంతటితో ఆగకుండా రెండురోజుల క్రితం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ లోని కాంగ్రెస్ భవన్ ఎదుట ఆందోళన చేశారు. కామాంధుడైన రాజయ్యను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి తీసుకురావద్దని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో రాజయ్య మంతనాలు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి ఒకే చెప్పారు. అయితే నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేకత ఎదురవడంతో పాటు వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు రాజయ్య పై విముక్త వ్యక్తం చేస్తున్నారు. అయినా రాజయ్య తన ప్రయత్నాలను ఢిల్లీ కేంద్రంగా కొనసాగించిన ఢిల్లీ పెద్దలు మొహం చాటేసినట్లు సమాచారం. దీంతో రాజయ్య రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఉద్యమం ఎగిసి పడుతుండడంతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేకపోవడంతో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తాటికొండ రాజయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ లో చేరారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల తో పాటు 2014, 2018 ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నుండి గెలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో రాజయ్య తొలి ఉపముఖ్య మంత్రి పదవి వరించింది. అయితే కొద్ది రోజులకే వివిధ ఆరోపణలు ఎత్తడంతో పార్టీ అధినేత కేసీఆర్ రాజయ్య పదవికి రాజీనామా చేయించారు. దీంతో రాజయ్య ఎమ్మెల్యేకే పరిమితమయ్యారు. రాజయ్య పై సొంత పార్టీకి చెందిన మహిళ లైంగిక ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి వరంగ్ల లోక్‌సభకు పోటీచేయాలనుకున్నా పరిస్థితి ప్రతికూలంగా మారింది.

# బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

**బిజెపి కార్యదర్శి బండి సంజయ్ వెల్లడి**



కరీంనగర్,ఫిబ్రవరి12 : తమకు ఎవరితోనూ పొత్తులు ఉండవని పొత్తులపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన అన్నారు. బిఆర్ఎస్తోఓ పొత్తులతో కలసి వెళతారన్న ప్రచారం జోరుగా సాగుతున్న వేళ ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని.. బీజేపీతో పొత్తు ఉంటుందని బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే మూర్ఖత్వపు పార్టీ తమది కాదన్నారు. ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పుకునే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణలో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ది మూడో స్థానమేనని, మూడో స్థానానికి వెళ్లే పార్టీతో పది స్థానాలు గెలిచే బీజేపీ పొత్తు పెట్టుకుంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త డ్రామాలు ఆడుతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇదిలావుంటే రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం పవర్ ఫుల్ గా మారనుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. అయోధ్య శ్రీ రామ మంది రానికి ఎంతో మంది భక్తులు సహాయ సహకారాలు అందించారు.. అదేవిధంగా ఈ మార్కండేయ గుడికి కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారిని ఎంపీ బండి సంజయ్ దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, పద్మశాలి సంఘం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల పద్మశాలి నాయకుల ఆధ్వర్యం లో శ్రీ మార్కండేయ స్వామివారి ఉత్సవాలు, శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు అందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. గుడి నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తానన్నారు ఎంపీ బండి సంజయ్.

# భారత మాజీ నౌకాధికారులకు విముక్తి

**భారత్‌కు అప్పగించిన ఖతార్**

**దౌత్యపరంగా విజయం సాధించిన మోడీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనిమిది మంది భారత నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. 18 నెలలుగా వీరు అక్కడి జైల్లో ఉన్నారు. వీరికి విధించిన మరణ దండనను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చిన విషయం తెలిసిందే. తాజాగా దాని నుంచి కూడా విముక్తి కల్పించిన ఖతార్ భారత్‌కు అప్పగించారు. ఏడుగురు ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు. ఖతార్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. దహ్రా గ్లోబల్ కంపెనీలో పనిచేస్తూ ఖతార్‌లో అరెస్టయిన ఎనిమిది మంది భారతీయ పౌరులను విడుదల చేయడాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. ఏడుగురు ఇప్పటికే స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరి విడుదలకు వీలుగా 'ఎమిర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ ఖతార్' తీసుకున్న నిర్ణయాన్ని మేము అభినందిస్తున్నాం అని విదేశాంగ శాఖ సోమవారం ప్రకటన విడుదల చేసింది. గూఢచర్యం ఆరోపణల కింద ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతార్ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు మూడుసార్లు మాత్రమే విచారణ జరిపి మరణ శిక్షను ఖరారు చేసింది. దీన్ని రద్దు చేయించేందుకు భారత ప్రభుత్వం దౌత్యపరంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. దీంతో అప్పీలు చేసుకోవడానికి అక్కడి కోర్టు అనుమతించింది. ఎట్టకేలకు పూర్తి విచారణ జరిపిన న్యాయస్థానం మరణ దండనను జైలు శిక్షగా మారుస్తూ 2023 డిసెంబర్ 28న తీర్పునిచ్చింది. దీన్ని కూడా అప్పీలు చేసుకునేందుకు 60 రోజుల గడువిచ్చింది. దీంతో అందుబాటు లో ఉన్న అన్ని న్యాయమార్గాలను వినియోగించుకున్న మన విదేశాంగ శాఖ వారి విడుదలకు విశేష కృషి చేసింది. అవన్నీ ఫలించి ఈరోజు వారు స్వదేశానికి చేరుకోవటంతో భారత్‌కు దౌత్యపరంగా గొప్ప విజయం లభించినట్లయింది.భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు, ప్రత్యేకంగా ప్రధాని మోదీ చొరవ వల్లే తమ విడుదల సాధ్య మైందని దిల్లీకి చేరుకున్న నేవీ మాజీ అధికారులు అన్నారు. సోమవారం తెల్లవారుజామున విమానా శ్రయానికి చేరుకున్న వారు 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. 'ఎట్టకేలకు క్షేమంగా ఇంటికి వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆయన వ్యక్తిగత జోక్యం లేకుంటే ఇది సాధ్యమయ్యేది కాదు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీకి కూడా నా కృతజ్ఞతలు' అని ఓ అధికారి అన్నారు. 'మోదీ జోక్యం చేసుకొని ఖతార్ ప్రభుత్వంతో ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం వల్లే మేం ఈరోజు మీ ముందున్నాం. ప్రధానికి, ఖతార్ ఎమిర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడానికి నా దగ్గర మాటల్లేవు. వారిద్దరి మధ్య ఉన్న సత్సంబంధాలే మా విడుదలకు దారితీశాయని దిల్లీకి చేరుకున్న నావికాదళ మరో మాజీ అధికారి అన్నారు. గల్ఫ్ దేశమైన ఖతార్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు. భారత్ పెద్ద ఎత్తున ఎల్ఎన్‌జీని అక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. దోహాకు గణనీయంగా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలపై.. గతంలో సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, ఈజిప్ట్ దేశాలు ఖతార్‌కు దారితీసే జల, వాయు, భూమార్గాలను దిగ్బంధించాయి. ఆ కష్ట సమయంలో కూడా మనదేశం నిర్మాణ సామగ్రి, ఆహార సరఫరాలో దోహాకు లోటు చేయలేదు. ఇరుదేశాల మధ్య రక్షణ సహకార రంగ ఒప్పందాలున్నాయి.

## కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపాలని కోరితే ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని విమర్శించారు . అసెంబ్లీకి రాని వ్యక్తి రేపు బహిరంగ సభకు వెళ్తారా అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ ఈఎన్‌సీ మురళీధరరావు తమకు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. పదవీ విరమణ చేసినా పదేళ్ల పాటు బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కొనసాగించారని విమర్శించారు. కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో చాలా మంది బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈఎన్సీ మురళీధరరావు చేత బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మాట్లాడించిందని ఆయన ఆరోపించారు. రిటైర్ అయినప్పటికీ ఆయనను పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో రేయింబవళ్లు పనులు జరుగుతుంటే గత ప్రభుత్వం ప్రశ్నించలేదని అడిగారు. శ్రీశైలంలో ఫ్లడ్‌లైట్లు పెట్టి మరీ పనులు చేసిందని తెలిపారు. గోదావరి జలాలు, శ్రీశైలంలో మన భూభాగాలున్నాయని వాటి కోసం ఒప్పందాలు చేసుకున్నాం అనడం అర్థరహితం అన్నారు. తెలంగాణ నీళ్ల కోసమే పుట్టిందని, వాటి కోసమే పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధిం చుకున్నామని పేర్కొన్నారు.

## ఒకే గొడుగు కిందికి క్లైమెట్, విద్యా రంగాలు

దుబాయ్ కేర్స్ సంస్థ సీఈఓ, వైస్ ఛైర్మన్ తారిఖ్ అల్ గర్గ్ సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. భారత విద్యా రంగానికి సంబంధించి కీలక చర్చలు జరిపారు. ప్రపంచ విద్యా వ్యవస్థ పురోగమనానికి తాము చేపడుతున్న చర్యల గురించి తారిఖ్ గర్గ్ రాష్ట్ర మంత్రికి వివరించారు. ఆయా దేశాల్లో విద్యాభివృద్ధి కోసం తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తోందని, వివిధ దేశాల ప్రభుత్వాలతో భాగస్వామ్యమయ్యి పనిచేస్తున్నామని తెలియజేశారు. మొదటి దశలో భాగంగా భారత్ తో సహా 10 దేశాల్లో విద్యా రంగం వేగవంతంగా పురోగమించడం కోసం గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ యాక్సిలరేటర్ (జీఈఎస్ఈ)ను మొదలుపెట్టామని తారిఖ్ గర్గ్ వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి సాధికారత కల్పించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే, కాప్28 క్లైమెట్ ఎజెండాలో విద్యా ప్రాముఖ్యతను కేంద్ర స్థానంలో చేర్పించామని, క్లైమెట్ మరియు విద్యా రంగాలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు.

# కేసీఆర్ ముక్కు నేలకు రాయాలి

**అసలు ఏ మొఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నారు**

**హరీష్ రావుపై మంత్రి కోమటిరెడ్డి ఫైర్**



హైదరాబాద్,ఫిబ్రవరి12 : తెలంగాణ అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు మధ్య మాటల యుద్ధం నువ్వా నేనా అన్నట్లు సాగింది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ప్రాజెక్టులు అప్పగింతపై సోమవారం అసెంబ్లీలో చర్చ జరిగింది. ముందుగా తెలంగాణ నీటి పారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టుల గురించి, కేఆర్ఎంబీకి వాటి అప్పగింతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంత్రి పీపీటీ అయ్యాక స్పీకర్ హరీష్ రావుకు సమయం ఇచ్చారు. హరీష్ రావు మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ పూర్తి అవాస్తవాలతో పీపీటీ ఇచ్చారన్నారు. వాస్తవాలు చెప్పాలని అన్నారు.నిజాలు చెప్పేందుకు తమకు కూడా పీపీటీ అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. స్పీకర్ అందుకు సుముఖత చూపించకపోవడం దురదృష్టకరం అని హరీష్‌రావు వాపోయారు. మంగళవారం (ఫిబ్రవరి 13) రోజు తాము నల్గొండలో సభ పెడ్తున్నామనే మంత్రి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం లేదనే ప్రకటన చేశారన్నారు. ఇది తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ విజయమని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఆ తర్వాత మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హరీష్‌కు చుక్కలు చూపించారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. అసలు ఏ మొఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నల్గొండ ప్రజలు చెప్పుతో కొట్టినట్టు తీర్పునిచ్చారన్నారు. కాగా గత ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకు గానూ 11 కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఇక నల్గొండ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని కేసీఆర్ మోసం చేస్తే నల్గొండ ప్రజలు భూపాల్ రెడ్డిని ఇంటికి పంపించారు.ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో మాట్లాడిన స్టేట్‌మెంట్ వినలేదా హరీష్ అని కోమటిరెడ్డి ఫైరయ్యారు. ఆంధ్ర సీఎం చెప్పాక కూడా తమ మీద నింద వేస్తే ఎలా అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాను మోసం చేసిన జగదీష్ రెడ్డికి ముఖం లేకనే ఇవ్వాళ సభకు రాలేదన్నారు.కృష్ణా జలాల విషయంలో కానీ, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు విషయంలో కానీ కేసీఆర్ నల్గొండ ప్రజలను మోసం చేశారని.. ముక్కు నేలకు రాసి, నల్గొండ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశరు. ఆ తర్వాతే నల్గొండ సభకు రావాలన్నారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. కేసీఆర్‌ను విమర్శించడం సరికాదన్నారు.

# (మొదటిపేజీ తరువాయి)

## హుక్కా కేంద్రాలను నిషేధిస్తూ చట్టం

శ్రీధర్ బాబు మాట్లాడుతూ హుక్కా సెంటర్లపై నిషేదం అవసరమనిఅన్నారు. యువత ధూమపానానికి వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. పొగకంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. అంతకుముందు దివగంత సభ్యులకు శాసనసభలో సంతాపం తెలిపారు. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనే హుక్కా నిషేధంపై నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ప్రకటించలేదు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం.. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత బానిసలుగా మారిపోతారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా నిషేధం విధిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. హుక్కా నిషేధంపై బిల్లును సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఒకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు మూతపడనున్నాయి. హుక్కా నిషేధం అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఎలాంటి ఉత్పత్తులను అమ్మటం, కొనటం నేరం.సిగరెట్, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, వినియోగానికి సంబంధించి యాడ్స్.. అంటే ప్రకటనలను కూడా తెలంగాణ రాష్ట్రంలో నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశ పెట్టగా ఎలాంటి చర్చ లేకుండా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించినందుకు తోటి సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. యువత ధూమపానానికి దూరంగా ఉండాలని ఇందుకు దూమపానం, పొగాకు సంబంధించి ఎలాంటి యాడ్స్ ను ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో సోమవారం హుక్కా సెంటర్లపై నిషేదం విధిస్తూ బిల్లు ను ఆమోదించారు.పొగ కంటే హుక్కా మరింత హానికరమని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

## మేము జీ హుజూర్ బ్యాచ్ కాదు

హయాంలో చేసిన పాపాలను కడుక్కోవడానికి ఈ మంత్రి పదవి ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. "హరీశ్, కడియంలా మేము జీ హుజూర్ బ్యాచ్ కాదు. మేం పదవుల కోసం పాకులాడే వాళ్లం కాదు.. ప్రజల కోసం ఉండేవాళ్లం. ఉద్యమ సమయంలో పదవులను వదులుకున్న చరిత్ర మాది. భారాస చీప్ పాలిటిక్స్ మానుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో చీలిక తీసుకురావాలని చూస్తున్నారు.గతంలోమాకు ప్రతిపక్ష హోదాలేకుండాచేశారు. రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేశారు. ఇప్పుడు తెలంగాణను కాపాడుకునే బాధ్యత మాపై పడింది. భారాస నల్గొండ సభకు జనం వచ్చే అవకాశం లేదు.. అట్టర్ ఫ్లాప్ అవుతుంది. కేటీఆర్‌కు దమ్ముంటే పార్టీని నడపాలి. హరీశ్ ను మా పార్టీలోకి రమ్మంటున్నాం.. ఆయన కష్టపడతారు.. అక్కడ భవిష్యత్ లేదు" అని చెప్పారు.

## సిసోడియాకు 3 రోజుల పాటు మధ్యంతర బెయిల్

వ్యతిరేకించారు. మనీష్ సిసోడియా శక్తివంతమైన నాయకుడని, సాక్ష్యాలను తారుమారు చేస్తారని కోర్టులో వాదించారు. వధూవరులు మాత్రమే తమ వివాహానికి ఐదు రోజుల సెలవు కోరవచ్చని సీబీఐ వాదించింది. ఒకరోజు మాత్రమే అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టును అభ్యర్థించింది. ఇరు వైపుల వాదనలు విన్న కోర్టు.. మనీష్ సిసోడియాకు మూడు రోజుల పాటు అనుమతి ఇచ్చింది.వివాహ వేడుకకు పోలీసు అధికారులు హాజరుకావడానికి సిసోడియా తరపు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. దీనికి, సిసోడియా తన న్యాయవాది ద్వారా.."నాతో పోలీసులనుపంపడంద్వారానాకుటుంబాన్ని అవమానపరచవద్దు'అని బదులిచ్చారు.

## దేశానికి సేవచేయడమే ముఖ్యం

వారు ఏశాఖలో చేరారన్నది ముఖ్యం కాదు.. దేశానికి అంకిత భావంతో సేవ చేయడం కీలకమని మోదీ అన్నారు. ఈ పదేళ్లలో మేం 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలను కల్పించామని ప్రధాని తెలిపారు. యువతకు 10 లక్షల ఉద్యోగాలు ఇవ్వా లనే లక్ష్యంతో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని ప్రధాని మోదీ అక్టోబర్ 2022లో ప్రారంభించారు. తాజాగా ఆయన 'కర్మయోగి భవన్'కు శంకుస్థాపన చేశారు. 'మిషన్ కర్మయోగి' కింద వివిధ వర్గాలను సమన్వయం చేసుకోవడానికి ఈ భవనాన్ని వినియోగించనున్నారు. సామర్థ్యాల పెంపు నకు అవసరమైన సంకల్పాన్ని మిషన్ కర్మయోగి బలోపేతం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

## ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంపు

### 46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తుకు అవకాశం

హైదరాబాద్,ఫిబ్రవరి12 : ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది.46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే విధంగా వయో పరిమితి సడలింపుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా.. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నిర్వహిస్తామని శాసనసభలో ప్రకటించారు. కొన్ని నిబంధనల కారణంగా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఆలస్యమైందని.. త్వరలోనే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తాజాగా వయో పరిమితి 46 ఏళ్లకు పెంచాలని తీసుకున్న నిర్ణయంతో జీవో విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే పూర్తి చేయగా.. సుప్రీంకోర్టులో కేసు కొంత వరకు అడ్డంకిగా మారింది. దీంతో తాజాగా ఆ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకునేందుకు సిద్ధమవ్వడంతో.. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియరైంది. పేపర్ లీకేజీతో మొదటి సారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దవ్వగా.. రెండోసారి నిర్వహించిన ప్రిలిమినరీకి అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో అక్రమాలకు అవకాశం ఉండటంతో పాటు ఓఎంఆర్ షీట్ల సంఖ్యలోనూ తేడాలున్నాయని అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లారు.హైకోర్టు ఆ పరీక్షను రద్దుచేయగా.. గత ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్‌కు వెళ్లింది. తాజాగా ప్రభుత్వం ఈ కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకుంది. అప్పట్లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం 503 పోస్టులతో.. మరో 60 పోస్టులను కలిపి మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంలో ఆ అప్పీల్ అడ్డంకిగా మారింది. దీంతో ఈ నెల 19న ఇదే అంశంపై సుప్రీంకోర్టులో అప్పీల్‌పై విచారణ జరగనుంది. కొత్త సర్కారు ఇప్పటికే ఆ అప్పీల్‌ను విత్‌డ్రా చేసుకుంటామని పేర్కొంటూ పిటిషన్ వేసింది. ఈనెల 19న పిటిషన్ విత్‌డ్రాకు కోర్టు అంగీకరిస్తే.. ఆ వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## బీసీల ప్రయోజనాలను నెహ్రూ ఫ్యామిలీ అణచివేసింది

### బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

హైదరాబాద్,ఫిబ్రవరి12 : నెహ్రూ నుండి మొదలు పెడితే రాజీవ్ గాంధీ వరకు ఓబీసీ లకి, బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేశారన్నారు బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా మోడీ కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టారన్నారు. బీసీల ప్రయోజనాలను నెహ్రూ ఫ్యామిలీ అణచివేసిందని ఆయన మండిపడ్డారు. మోడీ ప్రశ్నలకి రాహుల్ గాంధీ తో సహా ఎవరు సమాధానం చెప్పలేదని, కాంగ్రెస్ అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎస్సీ ఓట్ల కోసం తాపత్రయ పడుతున్నదన్నారు లక్ష్మణ్. మోడీ నీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు అవమానిస్తున్నారని, కర్పూరీ ఠాకూర్,చరణ్ సింగ్, పీవీ నరసింహా రావు కి భారత రత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందన్నారు లక్ష్మణ్. రామాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఎందుకు బహిష్కరించింది చెప్పలేదని, హిందువులను ఆ పార్టీ అవమానించిందన్నారు ఎంపీ లక్ష్మణ్. హిందువుల ను, దేవి దేవతలను అవమంచడమే సెక్యులరిజం అని ఆ పార్టీ భావిస్తోందని ఆయన మండిపడ్డారు. అసదుద్దీన్ అసలైన మతతత్వ వాది అని, హిందత్వం కోసం పనిచేస్తున్న ఏ వర్గాలను మోడీ ప్రభుత్వం విస్మరించలేదన్నారు లక్ష్మణ్. కేశవ రావు కూడా అయోధ్య రామ మందిరం పై పార్లమెంట్ లో చర్చిస్తే తప్పు పడుతున్నారన్నారు. వీళ్లకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. అయోధ్య పర్యాటక, ఆధ్యాత్మిక రంగంగా వెలుగొందుతోందని అన్నారు. రాముడు, రామసేతు మిథ్య అని కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. హిందువులను, హిందూ దేవుళ్లను విమర్శించడమే కాంగ్రెస్ లౌకిక వాదమని ఆరోపించారు. రాముడు మీద కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కిందని.. త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం హిందుత్వం కోసం పని చేస్తుందనీ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ విమర్శిస్తున్నారన్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక, బస్సు యాత్రలపై ఎన్నికల కమిటీ సమావేశాల్లో చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఎండగట్టడమే లక్ష్యంగా యాత్రలు నిర్వహిస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు.

# నేడు అధికార కాంగ్రెస్ నేతల కాళేశ్వరం సందర్శన



### ఏపీకి కృష్ణాజలాలను ధారపోసింది కేసీఆరే

### నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్

### కేఆర్ఎంబీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్,ఫిబ్రవరి12 : తెలంగాణ బడ్జెట్ సెషన్ వాడీవేడిగా జరుగుతోంది. కృష్ణా జలాలపై చర్చ జరిగింది. ఇలాంటి కీలక సమయంలో సభకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాక పోవడాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉందని సీఎం పేర్కొన్నారు. హరీశ్ రావు సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత చర్చల్లో పాల్గొనకపోవడాన్ని తప్పుపట్టారు. కృష్ణా జలాలపై చర్చ జరుగుతుంటే ఒక వ్యక్తి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తిని కరీంనగర్ నుంచి తరిమికొడితే.. మహబూబ్‌నగర్ వాసులు ఎంపీగా గెలిపించారన్నారు. ఇంత ముఖ్యమైన అంశంపై మాట్లాడేందుకు కేసీఆర్ ఎందుకు రాలేదని నిలదీశారు. ఈ రోజు తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాణ ప్రదమైన కృష్ణా జలాలపై అసెంబ్లీలో ప్రజా ప్రభుత్వం చర్చ పెట్టిందన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టిందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..? అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా..? అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఎంపీగా బిక్ష పెట్టిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రయోజనాలే పట్టని కేసీఆర్ కు తెలంగాణ ప్రయోజనాలు పడతాయా? అని నిలదీశారు. నీళ్లపై కీలక చర్చ జరుగుతున్న పుడు.. ఆ వ్యక్తి ఫాం హౌస్‌లో పడుకున్నారని కేసీఆర్ ను ఉద్దేశించి విమర్శించారు. మరోవైపు బీఆర్ఎస్ నేత సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. పద్మారావును నిజమైన తెలంగాణ ఉద్యమకారుడిగా పేర్కొన్నారు. ఆయనకు ప్రతిపక్ష నాయకుడు చేస్తే బాగుంటుందన్నారు. 551 టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావాలని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారని.. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ అనుకూలమా కాదా చెప్పాలి? అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువదీరిన తర్వాత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం కోసం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. ఆ సమయంలో కేసీఆర్ తుంటికి శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకున్నారు. అందువల్లే ఎమ్మెల్యేగా కూడా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇటీవల అసెంబ్లీకి స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ ఛాంబర్ లో శాసనసభ్యుడిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారు. ఇక ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదాలో సభకు వస్తారని అందరూ భావించారు. కానీ రాలేదు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగం రోజు కూడా గులాబీ బాస్ అసెంబ్లీవైపు చూడలేదు. బీఏసీ మీటింగ్ కేసీఆర్, కడియం శ్రీహరి పేర్లను బీఆర్ఎస్ ఇచ్చింది. కానీ బీఆర్ఎస్ అధినేత బీఏసీ సమావేశానికి డుమ్మాకొట్టారు. హరీశ్ రావును పంపించారు. కానీ పేరు లేకపోవడం హరీష్ రావును బీఏసీ మీటింగ్ నుంచి బయటకు పంపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజైన కేసీఆర్ శాసన సభకు వస్తారని భావించారు. అప్పుడు కూడా కేసీఆర్ గైర్హాజరయ్యారు. బడ్జెట్ పై జరిగిన చర్చలోనూ గులాబీ బాస్ పాల్గొనలేదు. ఇప్పుడు కృష్ణా జలాలపై కీలమమైన చర్చ జరుగుతున్న సమయంలో ఆయన రాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందుకే స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ రాకపోవడాన్ని తప్పుపట్టారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణా జలాలు తెలంగాణకు ప్రధాన ఆధారమని.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు విఫలమైందని ధ్వజమెత్తారు. కృష్ణాజలాలపై గత ప్రభుత్వం సరైన వాదనలను వినిపించలేదన్నారు. ఏపీ ప్రభుత్వం అదనపు నీటిని తరలిస్తున్నా మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇన్ ఫ్లో తగ్గి.. డైవర్షన్ పెరిగిందన్నారు. పాలమూరు- రంగారెడ్డికి రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో 1200 టీఎంసీలు డైవర్ట్ అయినట్లు పేర్కొన్నారు. 811 టీఎంసీలలో కేవలం 299 టీఎంసీలనే క్లెయిమ్ చేశారని.. అలాంటి బీఆర్ఎస్ 50 శాతం కావాలని మాట్లాడటం వింతగా ఉందన్నారు. చేసిందంతా చేసి.. నల్లగొండలో సభ పెడితే ఏం లాభం ఉంటుందని ప్రశ్నించారు.నీటి పంపకాల విషయంలో గత ప్రభుత్వం ఎలాంటి అబ్జెక్షన్ చెప్పకుండా మిన్నకుండిపోయిందన్నారు. ఏపీ సీఎం జగన్ కు.. నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ కృష్ణా జలాలను ధారపోశారని ఘాటు విమర్శలు చేశారు. ఇకపై సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా కృష్ణాజలాలను తరలించే ప్రసక్తే లేదన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికీ అప్పజెప్పే ప్రసక్తే లేదన్నారు. కృష్ణాజలాలపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. నదీజలాల పంపకాల్లో అన్యాయం జరిగిందనే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడితే.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా అన్యాయమే జరుగుతుందని మంత్రి ఉత్తమ్ వాపోయారు. బీఆర్ఎస్ వచ్చాక కృష్ణాజలాల్లో మరింత అన్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో.. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీకి వెళ్లి 299 టీఎంసీలు పంపకానికి ఒప్పుకుని.. నీటి వాటాలో తెలంగాణకు శాశ్వత నష్టం చేశారని దుయ్యబట్టారు. కృష్ణాజలాలపై ఏపీ సీఎం జగన్, కేసీఆర్ ఏకాంత చర్చలు జరిపారని.. ఈ విషయాన్ని స్వయంగా జగనే అసెంబ్లీలో చెప్పారన్నారు. శ్రీశైలం నుంచి రోజుకు 3 టీఎంసీల నీరు ఏపీకి వెళ్తుందని, దీనిపై ఎప్పుడైనా కేసీఆర్ నోరువిప్పి మాట్లాడారా ? అని ప్రశ్నించారు. నాడు బీఆర్ఎస్ చేసిన ఘనకార్యంతో.. నేడు నాగార్జునసాగర్ డ్యాం ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.

# కాంగ్రెస్ చెప్పిన విషయాలు అవాస్తవాలు

- అవాస్తవాల పుస్తకం అని బుక్ పేరు రాయల్సింది
- అపెక్స్ కమిటీ మీటింగ్‌లో కేఆర్ఎంబీ కనిపించలేదు
- ఉత్తమ్ సత్యదూరమైన ప్రజెంటేషన్ ఇచ్చారు
- అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి హరీశ్
- పవర్ ప్రెజెంటేషన్ మొత్తం ఇంగ్లీష్ లోనే..
- ఉత్తమ్ మాట్లాడేది మాకే అర్థం కాలేదు
- ప్రజలకు ఏం అర్థంమౌతుంది..?
- మీడియాతో చిట్ చాట్‌లో కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి12 : అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ అవాస్తవాలని ఆధారాలతో సహా తిప్పి కొట్టారు మాజీ మంత్రి హరీశ్ రావు. నల్లగొండ సభకు స్పందనగా మీరు ప్రాజెక్టులు అప్పజెప్పబోమని తీర్మానం చేయడం సంతోషమని.. తాము స్వాగతిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీలో ప్రాజెక్టులపై మాట్లాడిన హరీశ్ రావు.. కృష్ణా ప్రాజెక్టుల అంశంపై కాంగ్రెస్ పార్టీ చెప్పిన విషయాలు వాస్తవాలు కాదని.. అవి అవాస్తవాలన్నారు. అవాస్తవాల పుస్తకం అని బుక్ పేరు రాయల్సింది అని అన్నారు. ప్రాజెక్టులు అప్పగించే విషయం నాటి ప్రభుత్వం ఒప్పుకున్నది అని అబద్ధాలు చెప్పింది. అవాస్తవాలు చెప్పింది అని మండిపడ్డారు.అవాస్తవాలను ఏంటనేవి సభలో తెలిపారు హరీశ్ రావు. అపెక్స్ కమిటీ మీటింగ్‌లో కేఆర్ఎంబీ కనిపించలేదు. ఎందుకంటే మ్యాటర్ సబ్ జుడిస్ అని ఉంది. రెండోది.. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ నోటిఫికేషన్ సవాలు చేయలేదన్నారు. దీనికి సాక్ష్యం రాహుల్ బొజ్జా రాసిన ఆధారం చుడోచ్చు. 15.07.2021 గెజిట్‌లో మాడిఫికేషన్ చేయాలని రాశారు. ఇక మూడవ అవాస్తవం.. 16వ కేఆర్ఎంబీ సమావేశంలో చెప్పింది ఏమిటి. ఆపరేషన్ ప్రోటోకాల్ కాకుండా ఒప్పుకోము అని స్పష్టం చేశారు. నాలుగవ అవాస్తవం%ో%రెండో అపెక్స్ కౌన్సిల్‌లో నీటి వాటా వ్యతిరేకించడం జరిగింది. ఈ విషయం పై 27 లెటర్స్ రాయడం జరిగిందని తెలిపారు హరీశ్ రావు. కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నల్లగొండలో బీఆర్ఎస్ సభ పెట్టడంతోనే.. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పజెప్పడంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సత్యదూరమైన ప్రజెంటేషన్ ఇచ్చారని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి కలుగజేసుకుని మాట్లాడుతూ.. ఏపీ సీఎం జగన్ స్టేట్‌మెంట్ విన్నతర్వాత కేసీఆర్ తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు నల్లగొండ ప్రజలు చెప్పుతో కొట్టినట్లు సమాధానమిచ్చారని చెప్పారు. దీంతో మంత్రి వ్యాఖ్యలపై హరీశ్ రావు అభ్యంతరం తెలిపారు. పదేండ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తిపై అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీని చెప్పుతో కొడతామని తాము అనలేమా అని ప్రశ్నించారు. అమేథీలో రాహుల్‌ని కూడా ప్రజలు చెప్పుతో కొట్టినట్టేనా అని నిలదీశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సభాపతి ఏకపక్షంగా మంత్రి అవకాశం ఇవ్వడం తగదని విమర్శించారు. మంత్రి క్షమాపణలు చెబితేనే తాను మాట్లాడుతానని పట్టుబట్టారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ రికార్డుల నుంచి మంత్రి వ్యాఖ్యలను తొలగిస్తానని ప్రకటించడంతో హరీశ్ రావు తన ప్రసంగాన్ని కొనసాగించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ ప్రెజెంటేషన్ మొత్తం ఇంగ్లీష్ లోనే ఉందని, ఆయన తెలుగులో మాట్లాడకుండా.. ఇంగ్లీష్ మాట్లాడుతున్నారని, ఆయన మాట్లడేది మాకే అర్థం కావడం లేదు, తెలంగాణ ప్రజలకు ఏం అర్థంమౌతుందని ఆయన ప్రశ్నించారు.ఇదిలా ఉంటే.. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ తెలంగాణ అసెంబ్లీలో సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టడంపై కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన 'ఛలో నల్గొండ ఎఫెక్ట్!' కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా రేపు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తీర్మానాన్ని ప్రవేశపెట్టనుందని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ ట్వీట్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫొటోని కేటీఆర్ జోడించారు.

# కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి12 : కాంగ్రెస్ సర్కార్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. జల హక్కుల కోసం రేపు కేసీఆర్ హాజరయ్యే ఛలో నల్గొండ సభ ఏర్పాట్లను జగదీశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంతో కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందం చేసుకుంది. అందుకే రేవంత్ అప్పనంగా కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పారు. కాంగ్రెస్ అంటేనే మోసం.. నిండు సభలో అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటే. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే తామే తరిమేశాం అని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదు.? అక్కడ కేంద్ర బలగాలు ఎందుకు ఉన్నాయి..? అని ప్రశ్నించారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసింది. కేసీఆర్ బయలుదేరారు అనగానే కాంగ్రెస్ వాళ్లకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు.ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు, అన్నదాతలు సభకు భారీగా హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు జగదీష్ రెడ్డి. సభ చరిత్రలో నికిచిపోయేలా ఉంటుందన్నారు. అన్నదాతలు పార్టీలకు అతీతంగా తరలి వస్తున్నారు%ొ%ఇది రైతు గర్జన సభ అని అన్నారు. రైతులు పిడికిలి బిగిస్తే ఎంత పెద్ద పార్టీ అయినా భస్మం అవుతుందన్నారు. తమ కళ్ల ముందే నీళ్లు పోతుంటే రైతులు తట్టుకోలేక పోతున్నారని చెప్పారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు కేసీఆర్ సభకు వస్తున్నట్లు తెలిపారు జగదీష్ రెడ్డి.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కేసు విచారణ వాయిదా..!

హైదరాబాద్,ఫిబ్రవరి12 : గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సిఫారసు చేస్తూ గవర్నర్‌కు నామినేట్ చేసింది. అయితే, ఆ ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించిన విషయం విధితమే. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేయగా.. గవర్నర్ ఆమోదించారు. అయితే, దాసో శ్రవణ్‌కుమార్, కుర్ర సత్యనారాయణ ఇద్దరు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ నాయకులను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేశారంటూ గత ప్రభుత్వం ప్రతిపాదనలను గవర్నర్ తిరస్కరించారు. అప్పటి ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని.. దాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ లేదని వాదించారు. ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా.. ఈలోపే కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదం తెలపడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ మరోసారి హైకోర్టు తలుపుతట్టారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా హైకోర్టులో సోమవారం వాదనలు కొనసాగాయి. కోదండరాం, అమీర్ అలీఖాన్ వాదనలు వినిపించగా.. హైకోర్టు విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

## జగన్ రాజకీయ లబ్ధికి కేసీఆర్ సహకరించారు

### నదీ జలాలపై గత ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది

### మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్న

హైదరాబాద్,ఫిబ్రవరి12 : నదీ జలాల విషయంలో గత ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. నీటి సమస్యలు పరిష్కరించకుండా కేంద్రానికి ఎందుకు మద్దతు తెలిపారని నిలదీశారు. అసెంబ్లీలో కృష్ణా ప్రాజెక్టులు, కేఆర్ఎంబీ సంబంధిత అంశాలపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపీలో కలిపినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు? కేంద్రం వద్ద భారాస సర్కారు ఎందుకు మోకరిల్లింది? పదేళ్లపాటు భారాస సర్కారు న్యాయమైన తెలంగాణ వాటా సాధించలేకపోయింది. ఆ పార్టీ నేతలు తాము చేసిన తప్పులను అంగీకరించకుండా బుకాయిస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి జరగలేదని హరీశ్‌రావు చెప్పగలరా?ప్రాజెక్టుల్లో రూ.వేలకోట్ల అవినీతి జరిగింది. దీనిపై నేను ఆధారాలు చూపిస్తా. అప్పట్లో విద్యాసాగర్‌రావు సాగు నీటి మంత్రి అయితే ఈ పరిస్థితి ఉండేది కాదు.

# విభజన సమస్యలకు చెల్లుచీటి !

ఎన్నికలకు మరెంతో సమయం లేదు. గత పదేళ్లుగా విబజన హామీలు గాలికి పోయాయి. ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం అభివృద్ధి పనులను ప్రారంభించినా పరిస్థితి వేరుగా ఉండేది. తెలంగాణతో పోలిస్తే ఎపి ఓ రకంగా బాగా నష్టపోయింది. అక్కడ పదేళ్లుగా ఇద్దు ముఖ్యమంత్రులు మారినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. కేంద్రాన్ని నిలదీసే స్థితిలో వైఎస్ జగన్ లేరు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన షర్మిల విభజన హామీలపై గట్టిగానే నిలదీస్తున్నారు. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాలకు కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తే సింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి బిజెపి వద్ద ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయడంలేదు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగించుకునే ప్రయత్నం చేస్తోంది. నీటి వాటాలను సమంగా పంచితే వివాదాలు రావు. ఈ విషయంలో కూడా కేంద్రం పెద్దన్న పాత్ర పోషిండం లేదు. అలాగే విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఎన్నికల ముందు అయినా విబజన సమస్యలపై ఇరు రాష్ట్రాల నేతలు పోరాడాలి. ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరడంలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించడంలేదు. అక్కడ వైసిపిని, ఇక్కడ కాంగ్రెస్‌ను విమర్శించడంలో స్థానిక బిజెపి నేతలు బిజీగా ఉన్నారు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఎపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. దీనికి తోడు ఎపిలో ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేస్తే.. అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరించిందో అర్థం కావడం లేదు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడడంలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోలేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేసింది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు.

ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతలు. మళ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి. మోడీని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ అగమ్య గోచరంగా మారింది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ధోరణి మారలేదు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి చేరుకునేలా చేశారు. తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశ విదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించే వారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగు తున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు. ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగం నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. ప్రధానమంత్రి సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నారనడానికి లేదు. రాష్ట్రాలను గౌరవిస్తున్నానని చెప్పుకోవడం మినహా వారిని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగిస్తుంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడూ ప్రయోగి స్తూనే ఉంటారు. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. అలాగే ఉభయ రాష్ట్రాల సమస్యలను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

- కేంద్రాన్ని నిలదీయలేకపోతున్న జగన్
- అభివృద్ధి పక్కకు పోయిందన్న సిపిఎం

విజయవాడ,ఫిబ్రవరి12 : టిడిపి,జనసేనతో పాటు కమ్యూనిస్టులు కూడా అమరావతి, విశాఖ స్టీల్ తదితర విషయాలపై గట్టిగానే పోరాడుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులు కొంత వీధిపోరాటాలు ఎక్కువగానే చేస్తున్నారు. ఉద్యోగుల ఆందోళనలకు మద్దతు ఇవ్వటం ద్వారా సమస్యను బాగాను హైలెట్ చేశారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అరచేతిలో వైకుంఠం చూపించారు. వాస్తవం లో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమైంది. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్య ప్రజల ఆదాయాలు కుంచించుకుపోతున్నాయి. ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించటంలో జన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని సిపిఎం నేత వి.శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. అప్పులు చేయడం పంచి పెట్టడం అన్నరీతిలో పాలన సాగుతోంది. దీనిని ఎప్పిటికప్పుడు కమ్యూనిస్టులు గట్టిగానే విమర్శిస్తున్నాయి. అమరావతి, విశాఖ స్టీల్, కృష్ణపట్నం తదితర అంశాల్లో పెరుగుతున్న ప్రజా ఉద్యమాలు ఆటంకంగా మారుతున్నాయి. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం, విద్యార్థుల పోరాటాలు, మహిళ, దళిత, ఆదివాసీ ఉద్యమాలు, తాజా ఉద్యోగుల ఆందోళన ఇవన్నీ అందులో భాగమే. సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం



ఆందోళనలను నిరంకుశంగా అణచటానికి ప్రయత్నం చేస్తున్నదని వి.శ్రీనివాస రావు అన్నారు. నష్టపోతున్న శ్రామికుల పక్షాన కమ్యూనిస్టులు, కార్మిక తదితర ప్రజాతంత్ర సంఘాలు నిలబడి పోరాడుతున్నాయి. ప్రజల మధ్య ఐక్యత కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. వారిని చీల్చి ప్రజా ఉద్యమాలను బలహీన పర్చటానికి పాలక వర్గాలు కుట్ర పన్నుతున్నాయి. అందుకు కులం, మతం, ప్రాంతం లాంటి ఏ ఒక్క అంశాన్ని అధికార పార్టీ వదలటం లేదు. ఎపి కూడా అదానీ, అంబానీలకు స్థావరంగా మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమైపోయింది. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడానికి ఎర్రజెండాలపై అక్కసు వెళ్లగక్కారని సిపిఎం ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస రావు మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం చేసినా పోరాడలేని అశక్తతలో సిఎం జగన్ ఉన్నారని మండిపడ్డారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతు న్నాయి. 2019 ఎన్నికల తరువాత బిజెపి ద్రోహంపై ఒక్కసారి కూడా నోరు విప్పని జగన్ మోహన్ రెడ్డి పనిగట్టుకొని కమ్యూనిస్టులపై దాడికి దిగారని అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు ప్రపంచబ్యాంకు సంస్కరణలు తీసుకు వస్తే, అవే విధానాలను మరో పేరుతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఇద్దరూ తమ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారని చెప్పారు. రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసినా ప్రశ్నించటం లేదు. అందుకే కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేస్తుంటే అధికార వైసిపికి కంటగింపుగా వుందన్నారు.

# నేరాల గుర్తింపులో సీసీకెమెరాలు కీలకం



- కేసుల పరిష్కారంలోనూ కీలకంగా పుటేజి
- నిందితుల పట్టివేతలో తోడ్పడుతున్న దృశ్యాలు
- శాంతి భద్రతల పరిరక్షణలోనూ ముఖ్య భూమిక

హైదరాబాద్,ఫిబ్రవరి12 : శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. అందుకే వీటిని ఏర్పాటుఏ చేసేందుకు హైదరాబద్ సహా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ఇకపోతే హైదరాబాద్‌లో ఏర్పాటయిన సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం ద్వారా అన్ని జిల్లాలను అనుసంధానం చేస్తారు. అప్పుడు జిల్లాల్లో కూడా ఎప్పుడు ఏం జరిగినా ఇట్టే పసిగట్టే అవకాశం ఉంది. ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటవుతున్నాయి. అలాగే కొందరు ఔత్సాహికుల ద్వారా కూడా ఏర్పాటు చేయిస్తున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. కేసులను పసిగట్టి కూపీ లాగడంలోనూ బాగా పనికి వస్తున్నాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహి స్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదన్నారు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయని డీజీపీ తెలిపారు. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తున్నది. ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

# అమెరికా అగ్రరాజ్య నిర్మాతల్లో ఒకరు


## అబ్రహం లింకన్ జయంతి నేడు




వాషింగ్టన్,ఫిబ్రవరి12 : భగవంతుడు సృష్టించిన మనుషులందరిలోనూ ఒకే రంగు గల రక్తం ప్రవహిస్తోంది. అయితే కొందరు పుట్టుకతో భాగ్యవంతులు, మరి కొందరు నిరుపేదలు. మనిషికి మనిషి గౌరవం ఇవ్వాల్సివస్తే ఎవరిని గౌరవించాలి. ధనవంతుడినా లేక పేదవాడినా లింకన్ని ప్రశ్నిస్తే.. ఎగాదిగా చూస్తాడు. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఉంటుందంటాడు. ఇదే విషయాన్ని త్రికరణశుద్ధిగా నమ్మినవాడు అబ్రహాం లింకన్! 1861.. అమెరికా గతిని మార్చేసిన సంవత్సరం. మానవతావాది, నిస్వార్థ ప్రజాస్వామ్య నేత అబ్రహాం లింకన్ ఈ దేశ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించారు. ఆయనకు ముందు 15మంది, తర్వాత చాల మంది ఆ పీఠం మీద కూర్చున్నారు. అయితే, ఎవరూ ఆయన స్థాయిని చేరుకోలేకపోయారు. ఇప్పటికీ అమెరికా ప్రజల ఆరాధ్య అధ్యక్షుడు లింకనే అంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆయన అమెరికన్ల మనసులపై ముద్రవేశారు. 1809, ఫిబ్రవరి 12న అమెరికాలోని కెంటకీలో జన్మించాడు లింకన్. తండ్రి వడ్రంగి పనులు చేసేవాడు. చిన్నతనంలోనే విషజ్వరాల కారణంగా తల్లిని పోగొట్టుకున్నాడు. ఆర్థిక కష్టాల కారణంగా తరచూ వలసలు వెళ్లే కుటుంబంలో పెరగడంతో పెద్దగా చదువుకోలేదు. తల్లి మరణం తర్వాత తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. అయితే సవతి తల్లి లింకన్‌పై ఎంతగానో వాత్సల్యం పెంచుకుంది. సొంతబిడ్డలాగా సాకేది. ఆమె పెంపకంలోనే లింకన్ నీతి, నిజాయతీలను ఒంటబట్టించుకున్నాడు. 'మనిషికి బాగా జీవితంలో అన్నిటికన్నా ముఖ్యమైనది ఆత్మగౌరవం' అన్న తన తల్లి మాటలు లింకన్ మనసులో చెరగని ముద్ర వేశాయి. ప్రతి మనిషికి ఆత్మగౌరవం ఉంటుందని మనస్ఫూర్తిగా నమ్మినవాడు లింకన్. అందుకే నలుపు, తెలుపు భేదాలను అంగీకరించలేకపోయాడు. దేశంలో నల్లవారు బానిసత్వంలో మగ్గుతుంటే సుస్థిరత ఎక్కడుంటుందని ప్రశ్నించాడు. - అందుకే.. దేశంలో బానిసత్వం, వర్ణవివక్షను రూపుమాపుతానని ప్రకటించాడు. 'ది డివైడ్ స్పీచ్' పేరుతో ఆయన చేసిన ప్రసంగం అమెరికన్ల భవిష్యత్తునే మార్చివేసింది. మనుషులంతా సమానమని, వర్ణభేదం వద్దంటూ లింకన్ ఇచ్చిన పిలుపు చాలామందిని కదిలించింది. లింకన్ అమెరికా అధ్యక్షుడయ్యేలా చేసింది. నల్లవారి అభ్యున్నతి కోసం లింకన్ మరింత ముందుకెళ్లాడు. వీరికి ఓటు హక్కు కల్పిస్తానని ప్రకటించాడు. దీంతో కొందరు శ్వేత జాతీయులు లింకన్పై కుట్రపన్నారు. అంతమొందించేందుకు ప్రయత్నిం చారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన లింకన్ను 1865 ఏప్రిల్ 15న జాన్ విల్కీస్ బూత్ అనే డ్రామా నటుడు తుపాకీతో కాల్చిచంపాడు. అమెరికా అగ్రరాజ్యంగా అవతరించేందుకు పునాదులేసిన లింకన్ మరణంతో ప్రపంచం నివ్వెరపోయింది. ఆ దేశ చరిత్ర నుంచి ఓ దార్శనికుడు కనుమరుగయ్యాడు.

# ప్రాథస్మరనీయుడు థామస్ అల్వా ఎడిసన్

- విద్యుత్ వెలుగులు విరజిమ్మచేసిన మహానుభావుడు



ఆధునిక పరిజ్ఞాన ఆసరాతో, విద్యుత్ రంగంలో వచ్చిన అనూహ్యమైన మార్పులతో, మనిషి జీవన విధానం నేడు విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతున్నది. అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవాడు. సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవి. నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయి. అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు. ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేడు ఆయన జయంతి..1847, ఫిబ్రవరి 11న, అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో మిలాన్ అనే పట్టణంలో జన్మించారు.. 1879 వ సంవత్సరం ఎడిసన్ కు తన జీవిత కాలంలో ఒక గొప్ప సంవత్సరం అని చెప్పాలి. ఆయనకే కాదు మనందరం నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ చక్కగా చేసుకునేందుకు కారణం ఆ సంవత్సరమే. విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసే విధానాలను కనుగొని నాటికి ఏభై సంవత్సరాలు అయినను విద్యుత్ ఉపయోగించి కాంతిని సృష్టించే పక్రియ మాత్రం అందని ద్రాక్షపండే అయింది. ఎడిసన్ ఆ దిశగా పరిశోధనలు జరిపి ప్లాటినం ఫిలమెంట్ ను ఉపయోగించి పనిచేసే లైట్ బుల్బ్ రూపొందించారు. అది నిజంగా శాస్త్ర సాంకేతిక రంగంలో సరికొత్త మైలురాయి అని చెప్పవచ్చు.



prajamantalau daily pages (13-02-24)F_times of varha main (13-2).qxd 2/13/2024 4:35 AM Page 4



# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12( ప్రజా మంటలు)



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని వర్షకొండ, వేములకుర్తితో పాటు పలు గ్రామాలలోని పద్మశాలీ సంఘ భవనాలలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలీ సంఘ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ మహఋషి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు చాట్ల గణేష్ మాట్లాడుతూ ఋషి సంస్కృతి పద్మశాలీల కుల దైవమైన శ్రీ భక్త మార్కండేయ మహా ఋషి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాట్ల గణేష్, మామిడాల వరప్రసాద్, గుడ్ల అశోక్,శ్రీ వర్ధన్, దాసరి గణేష్ క్యాతం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు నాయిని కాళిదాస్, పద్మశాలీ జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల శ్రీహరి సంఘ సభ్యులు చిలివేరి శ్రీనివాస్, చిలివేరి ప్రసాద్, భూస రమేష్, బుస అజయ్, బుస దేవరాజ్, జోగ ధనంజయ, పురుషోత్తం, శ్రీధర్, రాజు ,వినయ్, మధు, ఆనంద్, మాజీ జడ్పీటీసీ అమృత భాయ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం

## 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

### సిఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :




జిల్లా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిగతించాలని సి ఐ టీ యూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని గోడ పత్రికలు విడుదల చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామన్నారు. కార్పొరేట్ విధానాలను ధిక్కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 2024 ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె గ్రామీణ బంధు అన్ని కార్మికుల రంగాలను కలుపుకొని జయప్రదం చేయాలని కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలన్నారు. మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానని మాటలను మర్చిపోయారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింపజేయాలని, ప్రతి వ్యక్తికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజువారి వేతనం 600 తగ్గకుండా నిర్ణయించి ఇవ్వాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సిపిఎఫ్ రద్దుచేసి పాత పెన్షన్ ఓపీఎస్ పునరుద్ధరణ వ్యతిరేకిస్తున్నది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదవ పే కమిషనర్ నియమించకుండా జాప్యం చేస్తున్నదని ఆరోపిస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దుచేసి తిరిగి యధావిధిగా పాత కార్మిక చట్టాలను అమలుచేయలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి స్కీమ్స్ అన్నిటిని వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికులందరూ ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్.ఇందూరి సులోచన, నాయకులు చంద్రయ్య, బి.శేఖర్, సలీం, హరీష్, మహ్మద్, లక్ష్మణ్,ె ఓ.వికాస్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి:

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, ఆర్డిఒలు, నర్సింహమూర్తి, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే భవిష్యత్ బంగారు మయం..

### ఘనంగా యూరో కిడ్స్ యాన్యువల్ డే సెలబ్రేషన్స్..




ద్యార్థులు కష్టపడి చక్కగా చదువుకోవాలని, ఈ రోజుల్లో చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ తో విద్యనభ్యసిస్తూ, ఉన్నత చదువులు చదివితే భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని హైదరాబాద్ ప్రాంత యూరోకిడ్స్ అకాడమిక్ ఆపరేషన్స్ మేనేజర్ సైద సమీర అన్నారు. పద్మారావునగర్ కు చెందిన యూరో కిడ్స్ స్కూల్ 13వ వార్షికోత్సవ సెలబ్రేషన్స్ సికింద్రాబాద్ హరిహర కళా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ... పేరేంట్స్ తమ చిన్నారులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తగిన విద్యా బుద్దులు చెప్పాలన్నారు. క్రమశిక్షణ తో కూడిన చదువు జీవితంలో ఎల్లవేళలా పనికొస్తుందన్నారు. స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన ప్రేయర్ సాంగ్స్, వెల్ కమ్ డ్యాన్స్ అందరిని అలరించాయి. చెట్లను కాపాడాలి అనే అంశంపై చిన్నారులు ప్రదర్శించిన స్కిట్ అందరిని ఆకట్టుకుంది. నర్సరీ, యూరో జూనియర్, యూరో సీనియర్ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సందర్భంగా సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ థామస్ ఉదయ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎస్తార్ విద్యావతి, అతిథులు మోసెస్ ప్రవీన్ కుమార్, గోపకుమార్, జోనతన్ పాల్, లీనా వర్జినా, దోరోతి మాగరేట్, ఎమాన్యూల్, స్టూడెంట్స్ పేరేంట్స్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ డైట్ క్యాంటీన్‌లో బ్రెడ్ మేకర్ ఏర్పాటు

### ప్రభుత్వ ఆసుపత్రుల డైట్ క్యాంటీన్ లల్లో మొదటిసారిగా..



సికింద్రాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజామంటలు) :

నిత్యం వేలాది మంది గాంధీ ఆసుపత్రి పేషంట్లు, వారి అటెండెంట్స్ కు పుడ్డను అందించే డైట్ క్యాంటీన్ లో నూతనంగా బ్రెడ్ మేకర్ (ఓవెన్)ను ఏర్పాటు చేశారు. రూ. 2లక్షలతో నెలకొల్పిన బ్రెడ్ ను తయారు చేసే మేకర్ మిషన్ ను సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..డైట్ కాంట్రాక్టర్ ఏర్పాటు చేసిన బ్రెడ్ మేకర్ మిషన్ తో నాణ్యమైన బ్రెడ్ లను సకాలంలో పేషంట్లకు అందించే వీలు కలుగుతుందన్నారు. బయట కొనే బ్రెడ్ లకు ఫంగస్వచ్చే అవకాశం ఉన్నందున, సొంతంగా తాజాగా బ్రెడ్ తయారు చేయడం వలన పేషంట్లకు క్వాలిటీ బ్రెడ్ లను అందించే అవకాశం ఉందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల డైట్ క్యాంటీన్ లల్లో మొదటిసారిగా రోటి మేకర్ తో పాటు బ్రెడ్ మేకర్ ఓవెన్ ను ఏర్పాటు చేసిన శ్రీవెంకటేశ్వర అసోసియేషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్ ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డా.జయకృష్ణ, చీఫ్ డైటీషియన్ రమేశ్, డైట్ కాంట్రాక్టర్ రవికుమార్, జయశ్రీ, విజయలక్ష్మి, శివాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన బిజెపి పట్టణ అధ్యక్షునికి సన్మానం




జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :

భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన రంగు గోపాల్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, పవన్ సింగ్,కొక్కిస సత్యం, బడే శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సాధనతోనో క్రీడాకారులకు మంచి ఫలితాలు

### కబడ్డీ అసోసియేషన్ టౌన్ అధ్యక్షులు ప్రశాంత్ రావు

జగిత్యాల ఫిబ్రవరి 12 ( ప్రజా మంటలు )



క్రీడాకారులు నిరంతర సాధన తోనే మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ అసోసియేషన్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు, జగిత్యాల వర్తక సంఘం సంయుక్త కార్యదర్శి బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ కోచింగ్ క్యాంప్ ను సందర్శించిన జగిత్యాల పట్టణ అధ్యక్షులు బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రావు మాట్లాడుతూ నిరంతర సాధన వల్లనే క్రీడాకారులు మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ కోచింగ్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు,ఉపయోగపడుతుందన్నారు. జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లాకు పెరు తీసుకురావలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల పిఈటీ రమ్య పాల్గొన్నారు..

# విద్యార్థులు అధైర్య పడకుండా చదువుకునేలా ఉపాధ్యాయులు, అధికారులు ప్రోత్సహించాలి

### కలెక్టర్ యాస్మిన్ భాష

జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు)




వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు అధైర్య పడకుండా ఉపాధ్యాయులు, అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్ట యస్మిన్ భాషా కోరారు. ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లను విజిట్ చేయాలని, 2వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అధైర్య పడకుండా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ లతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ళ నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసామని, కానీ కొంతమంది ఆఫీసర్లు మాత్రమే తమకు రిపోర్ట్ ఇస్తున్నారని, మిగతా అధికారుల నుండి ఎటువంటి రిపోర్ట్ తమకు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళను తప్పకుండా సందర్శించాలని, విద్యార్థులకు మనమే ఒక సపోర్ట్ సిస్టమ్ లా ఉండాలని పిల్లలు ఎలా చదువుతున్నారు. హాస్టళ్ళలో ఎం జరుగుతున్నది అన్ని విషయాలను తెలుసుకొని తమకు రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పరీక్షలలో ఫెయిల్ అయితే మళ్ళీ ప్రయత్నించాలని పరీక్షలే జీవితం కాదని కలెక్టర్ తెలిపారు. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత మరియు మోటివేషన్ తరగతులు, విద్య పట్ల అవగాహన తరగతులు నిర్వహించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాలు తనిఖీ చేయాలని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకు పిల్లలు చాలా సెన్సిటివ్ అయి వారి ప్రాణాలను తీసుకుంటున్నారని, అలా జరుగకుండా హాస్టల్స్ లో పిల్లలకు ఏదైనా సమస్య ఉంటె వార్డెన్లతో షేర్ చేసుకోవాలని, వారికి ఫ్రీ కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్ష కొండ సిసి రోడ్డుకు 11 లక్షల మంజూరు

### సిసి రోడ్లకు భూమి పూజ

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12 (ప్రజామంటలు) :



మండల పరిధిలో వర్ష కొండ గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుండి 11 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు అయినవి. పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉగాది గుట్ట వద్ద మూడు లక్షల తో సిసి రోడ్డు నిర్మాణం. అల్లూరి సీతారామరాజు వద్ద ఐదు లక్షలతో సిసి రోడ్ నిర్మాణం. పురాతన ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి మూడు లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి గ్రామ స్పెషల్ అధికారి తహసిల్దార్ ప్రసాద్ మరియు ఎంపీటీసీ కొనుకంటి చిన్న వెంకటి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న...గ్రామ స్పెషల్ అధికారి..తహసీల్దార్ ప్రసాద్ , గ్రామ ఎంపీటీసీ పొనుకంటి చిన్న వెంకటి, పంచాయతీ కార్యదర్శి రాకేష్ , కాంగ్రెస్ నాయకులు విజయ్. బొల్లి వేన శంకర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగామ గంగాధర్, ఎక్స్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు బో రిగం రాజు, ఇట్టే డి శ్రీను, బూస రాజేష్. బండి రాజేష్. శంకర్ రెడ్డి. ఇలాల వెంకట్ రెడ్డి. మలోవత్ సుదర్శన్. ఎంపిటిసి తిమ్మని రాములు.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఆలయానికి విరాళం అందజేసిన దాతలు

కోడిమ్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :



కొడిమ్యాల మండల కేంద్రములో పునర్నిర్మాణం జరుగుచున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొడిమ్యాల గ్రామానికి చెందిన కొండూరి భూపతి-విజయ పెద్ద కుమారుడు పవన్ -సౌమ్య, వీరి సంతానం ఆశ్రిత్, అక్షయ, చిన్న కుమారుడు: నవీన్ -శ్వేత, వీరి సంతానం అన్షుల్, అక్షర కూతురు అల్లుడు బొడ్ల రవీందర్ శైలజ, వీరి సంతానం సూర్య తేజ-నవ్య.సాయి తేజ ల కుటుంబ సభ్యులు, గర్భగుడి,అర్థ మండపం గోడలకు ఆలయ మండపం,ధ్వజస్తంభం ఫ్లోరింగ్ కొరకై సరిపడు గ్రానైట్ రాతిని దేవాలయానికి అందజేశారు. వస్తురూపమైన ఆలయమునకు సహకరించిన దాతలు కుటుంబ సమేతంగా ఈ రోజున ఆలయమునకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందించి స్వామి వారి మంగళశాసనములు అందజేసారు. ఆలయ నిర్మాణానికి మరియు అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల, భక్తుల, నిర్మాణ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.

prajamantalau daily pages (13-02-24)F_times of varha main (13-2).qxd 2/13/2024 4:35 AM Page 5



# పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం

## ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు - ఎంవీ నరసింహారెడ్డి

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు) :**



జగిత్యాల ప్రాంత వాస్తవ్యులతో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు అనుబంధం పెనవేసుకుంది. ఆయన సమకాలీకులే కాకుండా తొలినాళ్లలో ఆయన మంథని ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్యకర్తగా పనిచేసిన ఎంవి నరసింహారెడ్డి పివికి భారతరత్న ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశాడు. ఆధ్యాత్మిక రచయితగా, విశ్రాంత మండల విద్యాధికారిగా, ప్రస్తుతం శ్రీకాసుగంటి లక్ష్మీనరసింహారావు బిఈడీ కళాశాల కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్న ఎంవీ నరసింహారెడ్డి భారతదేశంలో సంస్కరణలకు ఆద్యుడిగా పిలువబడుతున్న పీవీ నరసింహారావుకు భారత అత్యుత్తమ పురస్కారం భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పీవీ నరసింహారావు కు తనకు ఉన్న అనుబంధాన్ని అనుబంధాన్ని నరసింహారెడ్డి "ప్రజా మంటలు "ప్రతినిధితో పంచుకున్నాడు. ఎంవి నరసింహారెడ్డి విద్యార్థి దశలో పీవీ తనయుడు పివి రంగారావుకు చదువుకునే రోజుల్లో మంచి మిత్రులు ఈ విధంగా పివితో ఎంవీ నరసింహారెడ్డికి అనుబంధం ఏర్పడిం దని తెలిపారు. కరీంనగర్ తిరందాస్ టాకీస్ లో తొలిసారి తెలంగాణ విద్యార్థి సంఘం సమావేశం ఏర్పాటు చేయడము తాను సెక్రెటరీ బాధ్యతతో అప్పుడు మంథని ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న పీవీ నరసింహారావును విద్యార్థులకు సందేశం ఇవ్వడానికి ఆహ్వానించినప్పుడు ఆ సమావేశములో పాల్గొన్న పీవీ నరసింహారావుతో తన అనుబంధం మరింత బలపడిందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి పివి మాట్లాడుతూ తన సందేశంలో విద్యార్థులు ఉన్నత విద్యలు పూర్తి అయిన తర్వాతనే ఉద్యమాల్లో ప్రవేశించాలని విద్యార్జనకు ఎలాంటి ఆటంకం చేసుకోరాదని పివి సూచించినట్లు తెలిపారు. కాగా పీవీ మంథని ఎమ్మెల్యేగా బరిలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావు సూచన మేరకు నరసింహారెడ్డి తన మిత్ర బృందంతో మంథనిలో పివికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నామని అప్పటి ప్రచారం చాలా నిరాడంబరంగా కొనసాగిందని మంథనిలో పనకంటి కిషన్ రావు నివాసంలో తమకు భోజనాలు ఏర్పాటు చేశారని ఆయన నేతృత్వంలోనే తమ ప్రచారంలో పాల్గొన్నామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. మన తెలుగు వ్యక్తికి సముచిత గౌరవం ఇచ్చి పీవీ నరసింహారావు కు అత్యుత్తమ భారత పురస్కారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఎంవీ నరసింహారెడ్డి ధన్యవాదాలు తెలిపి పీవీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు..

# వాణినగర్ పద్మశాలి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రభాకర్, రఘు



**జగిత్యాల, ఫిబ్రవరి 12(ప్రజా మంటలు) :**

వాణి నగర్ పద్మశాలి సేవా సమితి నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కొక్కుల ప్రభాకర్, వాసం రఘు కుమార్ లను సోమవారం ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా అసం శ్రీనివాస్, చింతకింది నరేందర్, సహాయ కార్యదర్శిగా కట్కము రవీందర్, కోశాధికారిగా జుంజూరు శ్రీహరి, డైరెక్టర్లు గా చెన్న శ్రీనివాస్, ఊరేడి భాస్కర్, పడాల సురేష్, వేముల రాజేందర్, చెన్న రఘు, గాలిపెల్లి రవి, మహిళా డైరెక్టర్లు గా జయశ్రీ, సుధ, లత, సూర్యకళ, అనురాధ, లక్ష్మీ ప్రసన్న లు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా చెన్న చంద్రయ్య, సలహదారులుగా గుర్రం దయాకర్, అడ్లగట్ల రవీందర్, ఎనగందుల నగేష్ లు నియమకయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు తప్పనిసరి - కలెక్టర్ ప్రావీణ్య

**హన్మ కొండ ఫిబ్రవరి 12(ప్రజా మంటలు) :**





వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇంటర్మీడియట్, టెన్త్ పరీక్షల నిర్వహణ పై నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి-28 నుంచి ఇంటర్మీడియట్, మార్చి-18 నుండి టెన్త్ పరీక్షల నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షల్లో జిల్లాలో ఎటువంటి సమస్యలు కూడా ఉత్పన్నం కాకుండా నిర్వహించాలని వీటికి సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని సంభదిత శాఖాదికారులకు సూచించారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఇంటర్మీడియట్ పరీక్షకు 26 సెంటర్స్ లో 12,620 మంది పరీక్షలకు హాజరవుతారని, అలాగే పదో తరగతి పరీక్షలకు 54 సెంటర్స్ లో 9455 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి హాహరయ్యే విద్యార్థులు ఆర్టీసి బస్సులలో పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచాలని, పరీక్షా హాలులో విద్యార్థిని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని, ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, త్రాగునీటి వసతి, పరిశుభ్రత నిర్వహణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సూచించారు. ప్రశ్నాపత్రాలను పోలీసు బందోబస్తు ద్వారా పరీక్షా కేంద్రాలకు, పరీక్ష ముగిసిన తర్వాత పోస్టల్ శాఖకు జవాబు పత్రాలను సీల్ చేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో తరలించాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు తమ విధులను భాద్యతగా నిర్వహించాలని, జిల్లాలోని ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, ఉప విద్యా శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ జిల్లా ఎన్నికలు

**కొడిమ్యాల నవంబర్ 12 (ప్రజా మంటలు) :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఎన్నికలు, జగిత్యాల జిల్లా కేంద్రంలో మన గౌరవ అసోసియేషన్ జగిత్యాల కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలలో జిల్లా అధ్యక్షుడిగా రాము లు, జిల్లా కార్యదర్శిగా సునంద్ రావు, కోశాధికారిగా వినయ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా సాయికృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీమతి ఉమాదేవి, సంతోష్, సంయుక్త కార్యదర్శులుగా సతీశ్ కుమార్, సామ్రాట్, సలహాదారులుగా చిన్నరాజయ్య, శ్రీమతి జలజ మరియు కార్యవర్గ సభ్యులుగా శ్రీధర్, శ్రీమతి విజయలక్ష్మి, శ్రీమతి కల్పన, శ్రీమతి రాజమణి గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# భక్త మార్కండేయునికి ప్రత్యేక పూజలు చేసిన డా. బోగ శ్రావణి



**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**

భక్త మార్కండేయ జయంతి సందర్భంగా సారంగాపూర్ మండలము అర్పపల్లి గ్రామం శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వివాహానికి ఆర్థిక సహాయం అందించిన యువజన స్వచ్ఛంద సేవా సమితి

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**




శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యములో సేవా కార్యక్రమములో ఒక భాగముగా ఆడపిల్లల పెండ్లి విషయములో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమములో కొంత ఆర్థిక సహాయమును అందించుటకై ఈ స్వచ్ఛంద సేవాసంస్థను నెలకొల్పినాము. ఇట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా సోమవారం. నిరుపేదకుటుంబానికి చెందిన గాజంగి మారుతి. లక్ష్మి.గార్ల కనిష్ట పుత్రిక అర్చన. గ్రామం.హబ్సీపూర్. మండలం"జగిత్యాల జగిత్యాల. జిల్లా.వివాహము చేస్తున్నందున శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ద్వారా రూ. 10,000/- ఆర్థిక సహాయం. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. గీతా సిల్క్ హౌజ్ అధినేత కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థము వారి కుమారుడు కస్తూరి శశిధర్. పెండ్లిపట్టుచీరను అందించడం జరిగింది. కార్యక్రమంలో. శ్రీ భక్త మార్కండేయ. యువజన స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షులు. చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు. అను మల్ల. శ్రీనివాస్ మానపురి శ్రీనివాస్ కోమాకుల సుదర్శన్ జోగ మల్లేశం. మాచర్ల శంకర్ అలుస దయాకర్ తదితరులు .పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన సింగిరెడ్డి వసంత తిరుపతిరెడ్డి

**కోడిమ్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**



కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చిలువేరి నరేష్, శరణ్య దంపతుల కుమార్తె ధాన్విక (4 నెలలు) గుండెకు రంధ్రం ఉందని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు తెలపగా చికిత్స కోసం దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపిన విషయం తెలిసిందే.. దాతలు ఎవరైనా ఆర్థికంగా తోచిన సహాయం చేయాలని పాప తల్లిదండ్రులు సోషల్ మీడియాలో తెలుపగా విషయం తెలుసుకున్న కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన బి అర్ ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి వసంత, తిరుపతి రెడ్డి దంపతులు నరేష్ ఇంటికి వెళ్ళి వైద్య ఖర్చుల కొరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, మరే అవసరం ఉన్నా సహకరిస్తామన్నారు. వారి వెంట భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ శుఖూర్, నాయకులు బైరివెంకట్,చాంద్ పాషా,కొలపురం రమేష్, గౌడ సంఘం అధ్యక్షులు కార్యదర్శి,గౌడ సంఘం నాయకులు చిలివేరి శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం పరశరాములు గౌడ్, లక్ష్మణ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, మొగిలి,కాసారపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ కార్యక్రమం చేపట్టిన గ్రామ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ ప్రసాద్.

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**



మండల పరిధిలో నీ వర్ష కొండ గ్రామంలో ప్రత్యేక పరిశుద్ధత పన్నులు సోమవారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు వారితో పాటు ఎంపిటిసి పొనకంటి చిన్న వెంకటి. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్. ఉపాధ్యాయుడు శ్రీనివాస్. అంగన్వాడి టీచర్స్. వివో ఏలు. ఏఎన్ఎం. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున దేవస్థానం హుండీ లెక్కింపు

**వేలేరు ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**



వేలేర్ మండలం మల్లికుదుర్ల గ్రామంలోని శ్రీ గట్టు మల్లికార్జున దేవాలయంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన హుండిలు విప్పి లెక్కించగా1,52,530 ఒక లక్షా యాబది రెండువేల ఏదు వందల ముప్పై రూపాయల ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు దేవాదాయ శాఖ పరిశీలకులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు అర్చకులు మరియు ఒగ్గు పూజారులు పాల్గొన్నారు

# స్థాన చలనం వ్యక్తికే తప్ప సేవలకు కాదు

## జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**



జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నేపథ్యంలో బదిలీల్లో భాగంగా జిల్లాలో సేవలందించి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న జిల్లాలోని ఎంపిడివోలను సన్మానించి అభినందించిన జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత సురేష్. మాట్లాడుతూ, ఉద్యోగులకు స్థాన చలనమే తప్ప సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని,అంకిత భావంతో పనిచేసే ప్రతి ఉద్యోగికి ప్రజల్లో గుర్తింపు,గౌరవం చిరకాలం ఉంటాయని జెడ్పీ చైర్ పర్సన్ అన్నారు. తాను జెడ్పీ చైర్ పర్సన్ గా పదవి గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు చాలా మంది ఎంపిడివోలు విధులు నిర్వహిస్తున్నారని తామంత ఒకే కుటుంబంల ఉంటు ఒకరికి మరొకరు అన్నట్లుగా సేవలు కొనసాగించమని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఎన్నికవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని, పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంతటి గుర్తింపు రావడంలో ఎంపిడివోల పాత్ర ఎంతో ఉందన్నారు. పల్లె ప్రగతిలో జగిత్యాల జిల్లాలో పల్లెలు స్వచ్ఛంగా ఉన్నాయంటే అందులో మీ పాత్ర,సేవలు మరువలేనివి అని ఒత్తిడిని తట్టుకొని ప్రజల కోసం మీరు అందించిన సేవలు జగిత్యాల జిల్లాను అగ్రగామిలో నిలిపిన మీరు ఏ ప్రాంతంలో ఉన్న ఏ అవసరం ఉన్న మీకోసం పనిచేసేందుకు తాను ఎల్లవేళల సిద్ధంగా ఉంటానని, ఎంపిడిఓలుగా విశిష్ట సేవలు అందించిన మీరు అందరు ఇంకా ఉన్నత స్థితికి చేరుకోవాలని మీ సేవలు చిరస్మరణీయంగా గుర్తుంటాయని జెడ్పీ చైర్ పర్సన్ నియాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రఘువరన్ గారు,మండల పరిషత్ అభివృద్ది ఆధికారులు పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో బస్సులు పెంచాలని కలెక్టర్ కు వినతి పత్రం

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**



బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు బోగోజీ. ముకేశ్ ఖన్నా ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం బస్సుల సంఖ్య ను పెంచాలి అని, జగిత్యాల నుండి జన్నారం, వయా సారంగాపూర్ మీదుగా వెళ్లే ఆర్ టి సి బస్సుల్లో రద్దీ ఎక్కవ గా ఉండి, విద్యార్థుల కు ఇబ్బందిగా ఉందని, పరీక్ష సమయం ను దృష్టిలో ఉంచుకొని, అదనపు బస్సు నడపాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు రామ్, అమర్, పాషా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి మిత్రునికి అపూర్వ సత్కారం

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**

జిల్లా కేంద్రంలోని శ్రీవాణి సహకార జూనియర్ కళాశాలలో 2004 -06 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్య నేర్పిన అధ్యాపక బృందాన్ని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతమైన కలమడుగు నుండి భారత ఆర్మీలో శిక్షణ పొంది ప్రస్తుతం కాశ్మీర్ సరిహద్దుల్లో సోల్జర్ గా పనిచేస్తున్న "బండ సురేష్ "ను ఆచార్య బృందంతో కలిసి ఘనంగా సత్కరించి దేశ సరిహద్దుల రక్షణలో తమ తోటి విద్యార్థి "సురేష్" సైనికుడిగా పనిచేయడం తమకెంతో గర్వకారణం అని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ కళాశాలలో చదువుతున్నప్పటి రోజుల మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. 2 దశాబ్దాల క్రితం విద్యార్థి దశ నుండి జీవితంలో స్థిరపడిన తర్వాత తామందరం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం ఒక మధురానుభూతి అని సురేష్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై అభిమానం వ్యక్తం చేసిన తోటి మిత్రులకు, అధ్యాపక బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



prajamantalau daily pages (13-02-24)F_times of varha main (13-2).qxd 2/13/2024 4:35 AM Page 6




# ఏఐ తో పేషంట్లకు ఆధునిక వైద్యం...

## గాంధీ అలూమ్నిలో ఒక రోజు వర్క్షాప్

**పద్మారావునగర్, ఫిబ్రవరి 12 (ప్రజామంటలు) :**

కొత్తగా వస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) లాంటి సాంకేతికతతో పేషంట్లకు సమీప భవిష్యత్ లో మరిన్ని ఆధునిక వైద్య సౌకర్యాలను సత్వరంగా అందించవచ్చని చికాగో ఇల్లినోస్ కాలేజీ ఆఫ్ మెడిసన్, ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్ ఎండీ డాక్టర్. వేమూరి ఎస్.మూర్తి అన్నారు. సోమవారం గాంధీ మెడికల్ కాలేజీ, ఉస్మానియా మెడికల్ కాలేజీ ల సంయుక్త ఆధర్వంలో గాంధీ అలూమ్ని ఆడిటోరియంలో జరిగిన ఆర్టిపిషీయల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) బేస్డ్ క్లినికల్ కేస్ డిస్కషన్ వర్క్షాప్ లో ఆయన పోగ్రాం డైరెక్టర్ గా పాల్గొన్నారు. ఈసందర్భంగా స్క్రీన్ పై పేషంట్ ను చూపెడుతూ ఎమర్జెన్సీలో ఏఐ టెక్నాలజీతో ఎలా అటోమెటిక్ గా డయాగ్నసిక్ చేయవచ్చో వివరించారు. ఈసందర్భంగా డాక్టర్ల మద్య గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. కార్యక్రమంలో గాంధీ అలూమ్ని అసోసియేషన్ డా.జీఆర్. లింగమూర్తి, సెక్రటరీ డా.రత్నం, డాక్టర్ మహేశ్వర్ పర్వతరెడ్డి, గాంధీ అనిస్తీషియా ప్రొఫెసర్ డా.నాగార్జున చక్రవర్తి, గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీ డాక్టర్లు పాల్గొన్నారు.



## కోరుట్ల నర్సింగ్ హెూమ్‌లో అరుదైన శస్త్ర చికిత్స



**కోరుట్ల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**



కోరుట్ల పట్టణంలోని కోరుట్ల నర్సింగ్ హెూంలో స్త్రీ వైద్య నిపుణులు డా. స్వీతి అనూప్ రావు అరుదైన శస్త్ర చికిత్సను విజయ వంతంగా పూర్తి చేశారు.ఈ శస్త్ర చికిత్స కు సంబందించిన విషయాలు వెల్లడిస్తూ కోరుట్ల వాస్తవ్యురాలైన నాజియా కౌసర్ (38)గత రెండు సంవత్సరాలనుండి తీవ్రమైన కడుపు నొప్పి, ఆయాసంతో భాధపడుతు తనను సంప్రదించగా చికిత్స కు సంబందించిన పరీక్షలు చేయగా కడుపులో పెద్ద, పెద్ద కనుతులు ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ చేయాగా కడుపులోనుండి దాదాపుగా గర్భశయంలో 8కిలోల ఫైబ్రాయిడ్ గడ్డలు మరియు అండాశయంలో 7కిలోల సీరస్ సిస్ట డినోమా గడ్డలను తొలగించామని ఈ గడ్డలు చాలా అరుదుగా వస్తాయని అన్నారు .ఈ ఆపరేషన్ లో సహకరించిన సర్జన్లు డా. అనూప్ రావు, డా. నారాయణ, డా. జగదీశ్ మరియు హాస్పిటల్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐఈఈఈ ఉత్తమ బ్రాంచ్ చాప్టర్ అడ్వైజర్ అవార్డు అందుకున్న రాము గౌడ్

### అభినందించిన సుమతి రెడ్డి కళాశాల అధ్యాపక బృందం






**భీమదేవరపల్లి ఫిబ్రవరి 12 (ప్రజామంటలు) :**

ఎల్కతుర్తి మండలం అనంతసాగర్ మండలంలోని సుమతీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ అడ్వైజర్ గా పనిచేస్తున్న ఈసిఈ విభాగానికి చెందిన మూల రాము గౌడ్ కు ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ ఔట్ స్టాండింగ్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ అడ్వైజర్ అవార్డు హైదరాబాదులో అందుకున్నారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి 169 ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట సేవలు అందించినందుకుగాను ఈ అవార్డును ప్రధానం చేశారు. సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ డా. రాజశ్రీ రెడ్డి రాముని అభినందించారు.

## స్టేట్ లెవెల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్లో కేపీఎస్ విద్యార్థిని

**కోరుట్ల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**




కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన కే పూజిత ఇటీవల శనివారం రోజున భద్రాచలం కొత్తగూడెం నందు నిర్వహించిన 9తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ అండర్ ఏజ్ గ్రూప్ ఆఫ్ 8, 14 ఇయర్స్ యందు జగిత్యాల్ డిస్టిక్ తరఫున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా తెలంగాణ స్టేట్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు సర్టిఫికెట్తో అభినందించగా స్టేట్ లెవెల్ లాంగ్ జంప్ లో పాల్గొన్న పూజితను కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ వెంకటేష్ పిటి శంకర్ మరియు అధ్యాపక బృందం సర్టిఫికెట్ మరియు మెమొంట్లతో సత్కరించడం జరిగింది. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం స్టేట్ లెవెల్ తో పాటు నేషనల్ లెవెల్ లో అకాడమిక్స్ తో పాటు ఆటలలో కూడా రాణిస్తుండడం గర్వకారణం అని కెపిఎస్ ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 12 (ప్రజామంటలు) :**



మండలంలోని ముల్కనూర్ లో భక్త మార్కండేయ దేవాలయంలో సోమవారం ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివభక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు రాపెల్లి రాజు, ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ (డిష్ ), గణకులు బండారి శ్రీనివాస్, కమిటిమెంబర్లు చిదురాల లక్ష్మి నరసింహ స్వామి, సబ్బని రమేశ్, చిదురాల ఐలయ్య, కోడూరి యాదగిరి, ఆడెపు రమేశ్, రాపెల్లి రాజు (డిష్) గాడిపెల్లి భిక్షపతి, పూజారి బండారి మొగిలి కుల బాంధవులు, పెద్దలు అందరు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

**గొల్లపల్లి ఫిబ్రవరి12 (ప్రజామంటలు)**




సోమవారం గొల్లపల్లి మండల ఎస్సై సిహెచ్ సతీష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొల్లపెల్లి మండలంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూసుకుంటానని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## సిసి రోడ్డుకు భూమి పూజ చేసిన మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12 (ప్రజమంటలు )**



ఎన్ఆర్ఈజీఎస్ పలు అభివృద్ధి పనులకు ఎర్దండిలో మరియు కోజన్ కొత్తూరులో భూమి పూజ చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ మహిళా మండల్ మండల అధ్యక్షులు నరసక్క . మరియు బీసీ సెల్ అధ్యక్షులు భూష రాజేశ్వర్. ఎంపిటిసి పోనుకంటి వెంకట్. దూదిగాం గంగాధర్. కార్యదర్శి పుదారి మనోజ్. కారోబర్ రతన్. నాయకులు నాచుపల్లి రాజ్ కుమార్. బోరిగం రాజు.గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం బాలయ్య. గుజ్జుల శ్రీనివాస్. మద్దుల గంగారెడ్డి. కుంట రాజేందర్. చెరుకూరి నడపన్న.. దాసరి శేఖర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు

### పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల ఫిబ్రవరి 12(ప్రజా మంటలు) :**



కోరుట్ల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం మూడు కోట్ల రూపాయలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కృషి తో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా మూడు కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు తెలిపారు. స్థానిక పత్రిక విలేకరులతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండలంలోని 19 పనుల కోసం 72 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని మల్లాపూర్ మండలంలోని 27 పనులకు 97 లక్షల రూపాయలు మంజూరయ్యాయని కోరుట్ల మండలంలోని 18 పనులకు 62 లక్షల రూపాయలు మంజూరయ్యాయని మెట్పల్లి మండలంలోని 18 పనులకు 69 లక్షల రూపాయలు మంజూరయ్యాయని జువ్వాడి కృష్ణారావు తెలియజేశారు ఈ సందర్భంగా ఇట్టి నిధుల మంజూరుకు సహకరించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## "ప్రజామంటలు" పత్రిక కథనానికి స్పందించిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

**వేలేర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు) :**



వేలేరు మండల కేంద్రంలో విచ్చలవిడిగా బెల్ట్ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఫిబ్రవరి 6 న, ప్రజామంటలు జాతీయ దిన పత్రికలో కథనం రాగా జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు వేలేరు గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై దాడి చేసి 6,120 రూ.ల మద్యం పట్టుకున్నామని టాస్క్ ఫోర్స్ సీఐ రాంబాబు తెలిపారు.


6
బుధవారం-07
ఫిబ్రవరి-2024
గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం దుకాణాలు
వర్మిట్ రూములో కనీస సౌకర్యాలు శూన్యం
మద్యం మత్తులో యువత

## గొల్లపల్లి మండలంలో ఘనంగా భక్తమార్కండేయ జయంతి వేడుకలు

**గొల్లపల్లి ఫిబ్రవరి 12(ప్రజా మంటలు) :**





గొల్లపల్లి మండలంలోని చందోలి రంగదాముని‌పల్లి శ్రీరాముల పల్లె వెనుగుమట్ల లొత్తునూర్ బొంకూర్ రాపల్లి రాఘవపట్నం పలు గ్రామాలో భక్త మార్కండేయ మహర్శి దేవాలయాల్లో కుంకుమ పూజలు, అబిషేకంతొ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను పద్మశాలీల అరాధ్య దైవమైన భక్త మార్కండేయుని జయంతిని భక్తి శద్దలతొ నిర్వహిస్తారు 11 రొజులు శివమార్కండేయ దీక్షలు తీసుకుని జయంతి రోజు దీక్ష విరమిస్తారు తీర్థప్రసాద సేకరించి అనంతరం అన్నదాన నిర్వహించారు ఈ కార్యక్రమంలొ మండల పట్టణలా అధ్యక్షులు మండల కార్యదర్శి అంకం భూమయ్య, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, కార్యదర్శి అందే లక్ష్మణ్,అలిశెట్టి రవిందర్, అలిశెట్టి సత్తయ్య,కొక్కుల భూమయ్య,స్వర్గం లక్ష్మినారాయణ, ఆసం గంగాధర్,వెంగల్ దాస్ మల్లేశం,ఓడ్నాల అంజి, కుందారం తిరుపతి,గుండ మహేష్, గాజంగి బాపు, పద్మశాలి కుటుంబ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో నవీన్ కుమార్ సన్మానం

**గొల్లపల్లి ఫిబ్రవరి 12(ప్రజా మంటలు) :**

గొల్లపల్లి ఎంపీడీఓ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించి బదిలీ పై యాదాద్రి భువనగిరి జిల్లాకి వెళ్లిన వెళ్తున్న ఎంపీడీఓ నవీన్ కుమార్ సాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోస్కుల జలందర్,ఛందోలి సింగల్ విండో చైర్మన్ గందె వెంకట మాధవరావు ఛందోలిమాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, పాదం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు



## భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ కుడలి వద్ద భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సూరారం దామెర చింతలపల్లి ఎల్కతుర్తి గోపాల్పూర్ పద్మశాలి భక్త మార్కండేయ భక్తులందరూ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు వేముల సమ్మయ్య వేముల రవీందర్ సుంకనపల్లి వీరలింగం రవీందర్ వల్లాల వేణుమాధవ్ దాసరి సంతోష్ ప్రవీణ్ వల్లాల బాలరాజు దాసరి రవీందర్ గోలి శేఖరయ్య గోలి వివేక్ ఆడెపు వీరస్వామి ఆడెపు లక్ష్మీనారాయణ దాసరి సత్యనారాయణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మారథాన్ అథ్లెట్ కెల్విన్ కిప్టుమ్ మృతి!

అథ్లెటిక్స్ ప్రపంచంలో విషాదం నెలకొంది. కెన్యాకు చెందిన మారథాన్ స్టార్ అథ్లెట్ కెల్విన్ కిప్టుమ్ ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడితో పాటు కోచ్ గెర్వైస్ హకిజిమానా కూడా మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరొక మహిళకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. అతి వేగం కారణంగానే కిప్టుమ్ కారు అదుపు తప్పి బోల్తా కొట్టిందని అధికారులు తెలిపారు. ఎంతో భవిష్యత్ ఉన్న కిప్టుమ్.. 24 ఏళ్లకే మరణించడంతో అథ్లెటిక్స్ ప్రపంచం శోకసంద్రంలో మునిగింది.కెన్యాలోని కప్తగట్ నుంచి ఎల్డోరెట్‌కు కెల్విన్ కిప్టుమ్ కారులో బయల్దేరాడు. అతడితో పాటు కోచ్ గెర్వైస్ హకిజిమానా, ఓ మహిళ కారులో ఉన్నారు. అతి వేగం కారణంగా కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో కిప్టుమ్, హకిజిమానా అక్కడిక్కడే మృతి చెందారు. మహిళకు తీవ్ర గాయాలు కాగా.. ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో కిప్టుమ్ కారు డ్రైవింగ్ చేస్తున్నాడని, అతి వేగమే ఈ ప్రమాదానికి కారణం అని పోలీస్ కమాండర్ పీటర్ ములింగే తెలిపారు.2023 అక్టోబర్‌లో మారథాన్‌లో కెల్విన్ కిప్టుమ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. షికాగోలో జరిగిన పోటీల్లో 2 గంటల 35 సెకన్లతో వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. కెన్యాకే చెందిన ఎలియడ్ కిప్చోగే పేరిట ఉన్న రికార్డును 34 సెకన్ల ముందే (2 గంటల 1 నిమిషం 9 సెకండ్స్) అధిగమించాడు. 24 ఏళ్ల కిప్టుమ్ తన మూడో పోటీలోనే ఈ ఘనత సాధించడం విశేషం. 2 గంటల లోపే మారథాన్‌ను పూర్తిచేయడం, పారిస్ ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయడం వంటి కలలు కన్నాడు. కానీ ఇంతలోనే కిప్టుమ్‌ను మృత్యువు వెంటాడింది.

prajamantalau daily pages (13-02-24)F_times of varha main (13-2).qxd 2/13/2024 4:35 AM Page 7



## మహేశ్ సరసన ఇండోనేషియా బ్యూటీ



మహేష్‌బాబు, ఎస్ఎస్.రాజమౌళి కాంబోలో 'ఎస్ఎస్ఎంబీ 29' సినిమా ప్రకటించినప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ఇంకా ప్రారంభం కాలేదు కానీ సినిమాపై రకరకాల వార్తలు పుట్టుకొస్తున్నాయి. సినిమా కథ నుంచి నటీనటుల వరకూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. తాజాగా మరో వార్త నెట్టింట షికారు చేస్తోంది. ఈ చిత్రం హీరోయిన్ ఎవరనే అంశం ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. పాన్ వరల్డ్ స్థాయిలో ఈ సినిమాని తెరకెక్కించనున్న రాజమౌళి.. దానికి తగ్గట్లు విదేశీ నటులనూ ఎంపిక చేసుకునే ఆలోచనలో ఉన్నారని టాక్. ఈ మేరకు ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయనే వార్త వైరల్ అవుతోంది. చెల్సియా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాజమౌళిని ఫాలో అవుతుండడంతో ఆ వార్తలకు బలం చేకూరిన్లైంది. ఇంతకుముందు బాలీవుడ్ హీరోయిన్ ఒకరు మహేశ్ సరసన నటించే ఛాన్స ఉందంటూ గాసిప్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియాలంటే జక్కన్న నోరు విప్పాల్సిందే! ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి చివర్లో లేదా ఏప్రిల్‌లో ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని తెలుస్తోంది. చెల్సియా గురించి చెప్పాలంటే ఆమె జకార్తాలో చదువు పూర్తి చేసి 2013లో హాలీవుడ్ ఫిల్మ్ 'రిరెన్'తో వెండితెరకు పరిచయం అయింది. తర్వాత 'స్ట్రీట్ సొసైటీ', 'హెడ్‌షాట్', 'మే ది డెవిల్ టేక్ యు' తదితర సినిమాలతో మంచి గుర్తింపు పొందింది. మరోవైపు, మార్వెల్ సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకుంది. ప్రస్తుతం క్రిస్ హెమ్స్‌వర్త్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించనున్నారని కథనాలు వస్తున్నాయి. వీటిలో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వెలువడాల్సిందే.

## మళ్లీ మేకప్ వేసుకోనున్న సమంత



మయోసైటిస్ అనారోగ్య కారణంతో సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన అగ్ర కథానాయిక సమంత మళ్లీ చురకుగా నటనకు రాబోతోంది . తను అంగీకరించిన చిత్రాలు, సిరీస్‌లు పూర్తి చేసి ప్రస్తుతం రెస్ట్‌లో ఉంది. ఈ గ్యాప్‌లో విదేశాల్లో చికిత్స పొందింది సామ్. తాజాగా సమంత నుంచి అభిమానులకు తీపి కబురు అందింది. సమంత బ్యాక్ టు వర్క్ అని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. త్వరలో మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు అభిమానులకు తీపి కబురు వినిపించింది. గతేడాది 'శాకుంతలం', 'ఖుషి' చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన సమంత 'సిటాడెల్' చిత్రీకరణ తర్వాత సినిమాల నుంచి విరామం తీసుకుంది. తాజాగా సినిమా చిత్రీకరణను మొదలు పెడుతున్నట్లు తెలుపుతూ ఇన్స్టా వేదికగా ఓ 'ఇప్పటికే చాలా మంది ఎప్పుడు షూటింగ్ సెట్‌లో కనిపిస్తారని అడుగుతున్నారు. ఇప్పుడు ఆ టైమ్ రానే వచ్చింది. 'నేను త్వరలో మళ్లీనా పనిని ప్రారంభించబోతున్నాను. కొన్ని రోజులుగా నేను ఒక నిరుద్యోగిగా ఖాళీగా ఉన్నాను. ఇటీవల నేనునా స్నేహితులు కలిసి హెల్త్ పాడ్‌కాస్ట్‌పై ఓ కార్యక్రమం చేశాం. త్వరలో దాన్ని విడుదల చేస్తాం' అని చెప్పారు సమంత. అయితే సమంత తదుపరి చిత్రాలు ఏంటనే విషయంపై ఎలాంటి క్లారిటీ లేదు. తను నటించిన సిటాడెల్ సిరీస్ విడుదలకు సిద్ధమవుతోంది. రాజ్ అండ్ డీకే ఈ సిరీస్‌కు దర్శకులు.

## షీనాబోరా హత్య కేసు

### నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ

2015లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసుపై డాక్యుమెంటరీ తీస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఇంద్రాణీ ముఖర్జియా స్టోరీ: బరీడ్ ట్రూత్' అనే పేరుతో ఈ డాక్యుమెంటరీ రానుండగా.. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రీసెంట్‌గా విడుదల చేసింది చిత్రబృందం. ఇక ఫస్ట్ లుక్‌తోనే ఈ డాక్యుమెంటరీకి ఫుల్ పాపులారిటీ రాగా తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 2015లో షీనాబోరా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. కన్నతల్లే కూతుర్ని చంపేసిన వైనం అందర్నీ విస్మయానికి గురి చేసింది. ఏప్రిల్, 2012 సంవత్సరంలో 24 ఏళ్ల షీనా బోరాను తల్లి ఇంద్రాణి ముఖర్జీ, ఆమె అప్పటి డ్రైవర్ శ్యాంవర్ రాయ్, ఆమె మాజీ భర్త సంజీవ్ ఖన్నాలతో కలిసి కారులో గొంతుకోసి చంపారు. ఆ తర్వాత రాయ్‌గఢ్ జిల్లాలోని అడవిలో ఆమె మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఇంద్రాణి ముఖర్జీ గత ఆరున్నర సంవత్సరాలుగా జైలులో ఉండి మే 2022 లో జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఇంద్రాణి ముఖర్జీ జీవితం ఆధారంగా ఈ డాక్యూమెంటరీ రానున్నట్లు తెలుస్తుంది.

# షాడో ఇమేజ్ కాదు..

# దమ్ముంటే నేరుగా రాయండి

### విమర్శకులకు హరీష్ శంకర్ సవాల్



షాడో ఇమేజ్ పెట్టి కాదు.. దమ్ముంటే నా ఫొటో వేసి.. నిర్మాత ఇంట్లో మద్యం తాగాడని రాయ్.. అంటూ బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ÷ర్ అయ్యారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 'ఈగల్' మూవీ సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హరీష్ శంకర్ అతిథిగా హాజరయ్యారు. 'ఈగల్' సినిమాపై వస్తున్న ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ.. తనపై లేనిపోని వార్తలు రాస్తున్న వారిపై ఆయన ఫైర్ అయ్యారు. మేము ఏ పొలిటికల్ అజెండా లేకుండా సినిమాలు తీయాలి. సినిమా అంటే ఒకటి కళాత్మకం.. రెండోది వ్యాపారం. నా సినిమా అన్ని పార్టీల వాళ్లు చూడాలని కోరుకుంటా. ఒక వర్గాన్ని దూరం చేసుకోవాలనే ఆలోచన నాకు ఎందుకు ఉంటుంది. పవన్ కళ్యాణ్ గారు కూడా నా గురించి చెప్పారు. 'మీరు సినిమా డైరెక్టర్. జనసేనకు సంబంధించి కానీ, వేరే ఇతరత్రా విషయాలలో కానీ మీరు రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదు'ని స్ట్రిక్ట్‌గ్రా చెప్పారు. మేము ఏ సినిమా చేస్తున్నా.. హౌస్‌ఫుల్ అవ్వాలని అనుకుంటాం. మాకు ఎటువంటి అజెండాలు ఉండవు. కార్తిక్ రెండో సినిమా చేసుకుంటున్నాడు. మేము ఉన్నాం కదా.. మా మీద సెటైర్లు వేసుకోండి. మేము రెడీ. అతనిపై సెటైర్లు ఆపండి. ఒక చిన్న లైన్ మిస్ అవుతున్నాం. క్రిటిసిజమ్‌కి, ట్రోలింగ్‌కు తేడా తెలియకుండా పోతుంది. విమర్శ వేరు.. ఎద్దేవా, ఎగతాళి వేరు. ఎవరో సోషల్ మీడియాలో ట్రోల్ చేశారంటే అర్థం ఉంది. మన రివ్యూస్ కూడా ట్రోల్ చేసే విధంగా ఉన్నందుకు బాధేస్తుంది. నాలుగు సంవత్సరాల నుండి సినిమా లేదు.. నిర్మాత ఇంట్లో కూర్చుని తెల్లవార్లు మద్యం తాగాడు ఓ డైరెక్టర్.. ఇతను పవన్ కళ్యాణ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టాడు అంటే.. ఇంకెవరు? మొత్తం రాసే ధైర్యం ఉండదు.. ఒక షాడో ఇమేజ్ పెడతారు. రా.. దమ్ముంటే నా ఫొటో వేసి.. హరీష్ శంకర్ తెల్లవార్లు తాగాడు అని రాయ్. నీ కౌంటర్‌కి నేను కౌంటర్ వేస్తాను. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటకు ముందు గ్యాప్ వచ్చింది అంటుంటాడు. నేనిప్పుడు రెండు సినిమాలు చేస్తున్నా. 'ఉస్తాద్ భగత్ సింగ్', 'మిస్టర్ బచ్చన్'. అతి త్వరలో పెద్ద హీరోలతో మరో రెండు సినిమాలు ప్రకటించబోతున్నా. ఇదేమన్నా ప్రొగ్రెస్ రిపోర్టా? మా నాన్నలాగా ఫీజ్ కట్టావా.. నేను ఏం చేస్తున్నానో నీకు చూపించడానికి?. నాలుగు కాకపోతే ఐదేళ్లు కుదరదు. నీకు ప్రాబ్లమ్ ఏంటి? నీ ఇంటికి వచ్చి ఏమైనా అడుగుతున్నానా? నా రెంట్ కట్టండని. ట్రోలింగ్ మాకేం కొత్తకాదు. మేము సినిమా రంగంలోకి అడుగుపెట్టేటప్పుడే.. మా అమ్మనాన్నలే మాపై మొదట ట్రోల్ చేశారు. సినిమా పుట్టాకే వెబ్‌సైట్స్ పుట్టాయ్. వెబ్‌సైట్స్ పుట్టాక సినిమా పుట్టలేదు. అన్నిటికి తెగించి.. ఎన్నో సౌకర్యాలు, సుఖాలు త్యజించి ఇక్కడకొచ్చి నిలబడ్డాం. అందరినీ అనడం లేదు. మళ్లీ అందరూ భుజాలు తడుముకోకండి. అని హరీష్ శంకర్ సీరియస్ అయ్యారు.

# కొత్త రూల్స్ పాటించకుంటే టీమిండియాలోకి నో ఎంట్రీ



టెస్ట్ క్రికెట్. బ్యాట్స్‌మెన్, బౌలర్ల మధ్య జరిగే పోటీ. అత్యంత క్లిష్టమైన ఫార్మాట్. 5 రోజుల పాటు జరిగే మ్యాచ్ ఇది. ప్రతి సెషన్‌లో ఆట మారుతుంది. కానీ, కాలక్రమేణా ఆట మరింత వేగంగా మారింది. ఇప్పుడు టెస్టు క్రికెట్ కంటే టీ20 క్రికెట్ వైపు ఆటగాళ్లు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. కారణం స్పష్టంగా ఉంది. అందులో డబ్బు ఎక్కువగా ఆర్జింజడమే. అలాగే, ప్రేక్షకులు ఫోర్లు, సిక్స్‌లకే ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు. 20 లీగ్‌లు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తుంటారు. ఇందులో ఆడేందుకు ఎక్కువ మంది ఆటగాళ్లు ఆసక్తి చూపిస్తుంటారు. కానీ ఇండియాలో మాత్రం సీన్ కాస్త వ్యతిరేకం. ఇక్కడి ఆటగాళు ఐపీఎల్‌లో తప్ప మరే ఇతర లీగ్‌లో ఆడేందుకు అనుమతి లేదు. కానీ, ఇప్పటికీ చాలా మంది భారతీయ ఆటగాళ్లు టెస్ట్ లేదా మరే ఇతర ఫార్మాట్ కంటే ఐపీఎల్‌కు ఎక్కువ ఆకర్షితులవుతున్నారు. ఆటగాళ్లు నెలరోజుల ముందే అన్నీ మర్చిపోయి ఐపీఎల్‌కు సిద్ధమవుతుంటారు. అయితే, ఇప్పుడు ఈ ఆటగాళ్లను నియంత్రించేందుకు బీసీసీఐ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది.బీసీసీఐ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌కు దూరమై నెలరోజుల ముందే ఐపీఎల్‌కు సన్నద్ధం కావడం పట్ల సంతృప్తిగా లేరని ఒక నివేదిక పేర్కొంది. టైమ్స్ ఆఫ్ ఇండియాలోని ఒక నివేదిక ప్రకారం, ఆటగాళ్లు తప్పనిసరిగా రంజీ ట్రోఫీ ఆడాలని మూలం తెలిపింది. రెడ్ బాల్ క్రికెట్, ముఖ్యంగా రంజీ ట్రోఫీ పట్ల టీమిండియాలోని కొందరు ఆటగాళ్ల వైఖరి పట్ల బీసీసీఐ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరికొద్ది రోజుల్లో, రంజీ ట్రోఫీలో తమ రాష్ట్ర జట్టుకు ఆడాలని బీసీసీఐ ఆటగాళ్లందరికీ తెలియజేసింది. అన్‌ఫిట్, కోలుకుంటున్న ఆటగాళ్లకు మాత్రమే మినహాయింపు ఉంటుంది. జనవరి నుంచి ఇప్పటికే మోడ్‌లో ఉన్న కొంతమంది ఆటగాళ్లతో బోర్డు సంతోషంగా లేదు.ఇటీవల ఇషాన్ కిషన్ రంజీల్లో ఆడకపోవడంపై తీవ్ర దుమారం రేగింది. దక్షిణాఫ్రికా పర్యటన మధ్యలో విశ్రాంతి తీసుకున్న ఇషాన్ జట్టుకు దూరమయ్యాడు. అప్పటి నుంచి తిరిగి రాలేకపోయాడు. కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రతిసారీ ఇదే మాట చెబుతూ ఉంటే ఇషాన్ తిరిగి రావాలంటే ముందుగా రంజీ ఆడాలి. అప్పటి నుంచి జార?ండ్ జట్టు చాలా రంజీ మ్యాచ్‌ల్లో పాల్గొంది. కానీ, ఇషాన్ ఒక్కసారి కూడా కనిపించలేదు. హార్దిక్ పాండ్యా కూడా ఇదే వైఖరితో ఉన్నాడు. గాయం కారణంగా హార్దిక్ 2023 ప్రపంచకప్‌నకు దూరమయ్యాడు. అప్పటి నుంచి అతను కోలుకున్నట్లు చాలా వీడియోలు వెలువడ్డాయి. అయితే, అతను తిరిగి వచ్చేది ఐపీఎల్ లీగ్‌లోనే అనే వస్తున్నాయి. హార్దిక్ కొన్నాళ్లుగా టెస్టు క్రికెట్ ఆడలేదు. కానీ, ఇప్పుడు అల్టిమేటం జారీ చేసే మూడ్‌లో ఉంది. దేశీయంగా ఆడకుండా జట్టులోకి తిరిగి రావడానికి అనుమతించమని ఆటగాళ్లకు స్పష్టమైన సందేహాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐపీఎల్‌పై ఎక్కువగా దృష్టి సారించే యువ ఆటగాళ్లకు సమస్యలు రానున్నాయని తెలుస్తోంది. ఇదే జరిగితే యువ ఆటగాళ్లకు సమస్యలు పెరిగే అవకాశం ఉంది.

## ఫుల్లుగా మద్యం తాగి, పబ్‌లోనే పడిపోయిన గ్లెన్ మాక్స్‌వెల్




ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ అద్భుతంగా రాణించాడు. ఈ మ్యాచ్‌లో అతను 55 బంతుల్లో 120 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్ తర్వాత మాక్స్వెల్ మాట్లాడుతూ.. గతనెలలో అడిలైడ్‌లో మద్యం సేవించి, పార్టీలు చేసుకున్న తర్వాత జరిగిన సంఘటనను గుర్తుచేసుకున్నాడు. దాని కారణంగా అతను ఆసుపత్రిలో చేరవలసి వచ్చిందని తెలిపాడు. జనవరి 19న, అడిలైడ్‌లోని ఒక పబ్‌లో పార్టీ తర్వాత గ్లెన్ మాక్స్‌వెల్ మూర్ఛపోయాడు. ఆ తర్వాత అతన్ని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వచ్చింది. రెండో టీ20 తర్వాత తొలిసారిగా ఈ ఘటన గురించి మాక్స్‌వెల్ మాట్లాడాడు. 'ఈ సంఘటన నన్ను ప్రభావితం చేసిన దానికంటే నా కుటుంబాన్ని ప్రభావితం చేసింది' అంటూ చెప్పుకొచ్చాడు. ఈ ప్రమాదం తర్వాత, క్రికెట్ ఆస్ట్రేలియా మాక్స్‌వెల్‌కు ఒక వారం సెలవు ఇచ్చింది. దాని కారణంగా అతను వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాల్గొనలేకపోయాడు.మాక్స్‌వెల్ మాట్లాడుతూ, 'నాకు ఒక వారం సెలవు ఉంది. నేను ఆటకు దూరంగా ఉండాలని నాకు తెలుసు. నేను తిరిగి వచ్చి, జిమ్‌లో చెమటలు కక్కించాను. నేను చాలా బాగున్నాను, రిఫ్రెష్‌గా ఉన్నానంటూ చెప్పుకొచ్చాడు.ఇంతకుముందు అడిలైడ్‌లో నాకు చేదు అనుభవం ఎదురైందని మ్యాక్స్‌వెల్ తెలిపాడు. ఆల్ రౌండర్ ప్లేయర్ మాట్లాడుతూ, 'నా తల్లిదండ్రులు కూడా ఇక్కడే ఉన్నారు. ఒకటి రెండు పర్యాయాలు వాళ్లతో అడిలైడ్‌కు నా ప్రయాణం బాగోలేదు. చివరిసారి అడిలైడ్‌కు రావడానికి ప్రయత్నించినప్పుడు నా కాలు విరిగింది. ఈ శతాబ్దం తర్వాత విషయాలు సానుకూలంగా ఉన్నాయి. ప్రస్తుతం నా దృష్టి అంతా టీ20 ప్రపంచకప్‌పైనే. ఆ టోర్నమెంట్‌లో నేను ఎంత మంచి ప్రదేశంలో ఉండగలిగితే అంత మంచి ప్రదేశంలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు.వెస్టిండీస్‌తో జరిగిన రెండో టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో సెంచరీ చేయడం ద్వారా గ్లెన్ మాక్స్‌వెల్ ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారత కెప్టెన్ రోహిత్ శర్మను సమం చేశాడు. వీరిద్దరికీ ఇప్పుడు తలో 5 సెంచరీలు ఉన్నాయి.

## విశ్వంభర కోసం రామోజీలో సెట్



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను వేస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సెట్‌లో మెగాస్టార్‌తో పాటు విలన్స్‌పై భారీ యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నట్లు టాక్. అయితే ఈ సీక్వెన్స్‌లో చిరంజీవి గెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని యాక్షన్ విజువల్స్‌గా కూడా గూస్‌బంప్స్ తెప్పిస్తాయని తెలుస్తుంది. ఇక ఇదే గనుక నిజం అయితే మెగా ఫ్యాన్స్‌కు చాలా రోజుల తర్వాత ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక ఈ మూవీ సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com